www.aakshitha.com
People's voice
అక్షిత
జాతీయ దినపత్రిక
AKSHITHA NATIONAL DAILY
తెలంగాణ దిక్సూచి
ఆదివారం | 14 | డిసెంబర్ | 2025 | పేజీలు: 08

# అల్లం సేవలు జర్నలిజం చరిత్రలో మరువలేనివి

### టీయూడబ్ల్యూజే, టీజేఎఫ్ భద్రాద్రి కొత్తగూడెం జిల్లా అధ్యక్షులు కల్లోజి శ్రీనివాస్

### వృద్ధాశ్రమంలో అన్నదానం, పండ్లు పంపిణీ



భద్రాద్రి కొత్తగూడెం, అక్షిత ప్రతినిధి : తెలంగాణ రాష్ట్ర తొలి ప్రెస్ అకాడమీ చైర్మన్,టీయూడబ్ల్యూజే,టీజేఎఫ్(హెచ్- 143) రాష్ట్ర అధ్యక్షులు అల్లం నారాయణ జన్మదినం సందరరేగా శనివారం భద్రాద్రి కొత్తగూడెం జిల్లా కేంద్రంలో ఘనంగా వేడుకలు నిర్వహించారు. జిల్లా కేంద్రంలోని మున్సిపల్ కార్యాలయం సమీపంలో ఉన్న శ్రీ జ్యోతి వృద్ధ , వికలాంగుల ఆశ్రమంలో టీయూడబ్ల్యూజే,టీజేఎఫ్ (హెచ్-143) యూనియన్ ఆధ్వర్యంలో అన్నదాన కార్యక్రమంతో పాటు వృద్ధులకు పండ్ల పంపిణీ చేపట్టారు.ఈ సందరరేగా యూనియన్ నాయకులు, సభ్యులు, జర్నలిస్టులు ముందుగా అల్లం నారాయణ కి జన్మదిన శుభాకాంక్షలు తెలియజేసి కేక్ కటింగ్ కార్యక్రమాన్ని ..మిగతా 2లో

# పటిష్ట పోలీసు బందోబస్తు

### కలెక్టర్ అభిలాష అభినవ్



నిర్మల్, అక్షిత ప్రతినిధి : గ్రామ పంచాయతీ రెండో విడత ఎన్నికల నిర్వహణలో ఎలాంటి తప్పులకు తావు ఉండకూడదని జిల్లా కలెక్టర్ అభిలాష అభినవ్ అన్నారు. నిర్మల్ పట్టణంలోని ఎన్టీఆర్ మినీ స్టేడియంలో ఏర్పాటు చేసిన ఎన్నికల సామాగ్రి పంపిణీ కేంద్రాన్ని ఆమె తనిఖీ చేసి, మండలాల వారీగా కౌంటర్లను పరిశీలించారు. సిబ్బంది సమయానికి పోలింగ్ కేంద్రాలకు చేరుకొని ఏర్పాట్లు పూర్తి చేయాలని, ఉదయం 7 గంటలకు పోలింగ్ ప్రారంభించి నిర్బంధాలు లేకుండా నిర్వహించాలని సూచించారు. ప్రతి రెండు గంటలకు పోలింగ్ శాతం నివేదికలు పంపాలని తెలిపారు. సిబ్బందికి భోజనం, త్రాగునీరు వంటి సౌకర్యాలను పరిశీలించారు. జిల్లా ఎస్పీ జానకి షర్మిల మాట్లాడుతూ, రెండో విడత ఎన్నికలను పటిష్ట పోలీసు బందోబస్తుతో శాంతియుతంగా ..మిగతా 2లో



# నిర్లక్ష్యానికి తావివ్వొద్దు

## పారదర్శకంగా ఎన్నికల ప్రక్రియ

### కలెక్టర్ ఇలా త్రిపాఠి



మిర్యాలగూడ, అక్షిత ప్రతినిధి : రెండవ విడత గ్రామపంచాయతీ ఎన్నికలను పారదర్శకంగా నిర్వహించాలని జిల్లా కలెక్టర్, జిల్లా ఎన్నికల అధికారి ఇలా త్రిపాఠి అన్నారు.

ఆదివారం మిర్యాలగూడ డివిజన్ పరిధిలోని 10 మండలాలలో రెండవ విడత గ్రామపంచాయతీ ఎన్నికలు నిర్వహించనున్న దృష్ట్యా శనివారం ఆమె మాడుగులపల్లి మండల కేంద్రంలో ఏర్పాటు చేసిన ఎన్నికల సామాగ్రి పంపిణీ ,స్వీకరణ( డిస్ట్రిబ్యూషన్ రిసెప్షన్) కేంద్రాన్ని తనిఖీ చేసి ఎన్నికల సామాగ్రి పంపిణీకి చేసిన ఏర్పాట్లను పరిశీలించారు. అంతేకాకుండా స్టేజ్- 2 అధికారులతో మాట్లాడారు.గ్రామపంచాయతీ ఎన్నికలలో ఫోలింగ్ తో పాటు ,ఓట్ల లెక్కింపును పారదర్శకంగా ..మిగతా 2లో

# పొరపాట్లకు తావివ్వొద్దు

### ఎన్నికలలో ఎలాంటి తప్పులు ఉండకూడదు

### కలెక్టర్ హనుమంతరావు



వలిగొండ/అక్షిత న్యూస్: పంచాయతీ ఎన్నికల్లో పాల్గొంటున్న ఉద్యోగులకు ఎన్నికల విధులపై పూర్తి అవగాహన ఉండాలని యాదాద్రి కలెక్టర్ హనుమంత రావు సూచించారు. ఈ మేరకు 14వ తేదీ రెండో విడత పోలింగ్ జరుగనున్న నేపథ్యంలో వలిగొండ మండల కేంద్రంలోని దేవిశ్రీ గార్డెన్లో అధికారులతో కలెక్టర్ సమావేశం నిర్వ హించారు. ఈ సందరరేగా ఆయన మాట్లాడుతూ.. ఎలాంటి సందేహాలు ఉన్నా ముందుగానే నివృత్తి చేసుకోవాలని హితవు పలికారు. శిక్షణ తరగతులు సందర్శించిన సందరరేగా కలెక్టర్ పీవోలకు కీలక సూచనలు ..మిగతా 2లో

# పక్కా ప్రణాళికబద్ధంగా ఉండాలి

### నిష్పక్షపాతంగా ఓటు హక్కు వినియోగించుకోవాలి

### రెండవ దశ గ్రామ పంచాయతీ ఎన్నికలకు అన్ని ఏర్పాట్లు పూర్తి

### కలెక్టర్ తేజస్ నంద్ లాల్ పవార్



సూర్యాపేట, అక్షిత ప్రతినిధి : ప్రజలు తమ ఓటు హక్కుని నిష్పక్షపాతంగా వినియోగించుకోవాలని జిల్లా కలెక్టర్ తేజస్ నంద్ లాల్ పవార్ సూచించారు. శనివారం ఆయన చివ్వెంల, మోతే, నడిగూడెం, కోదాడ, అనంతగిరి, చిలుకూరు మండలాలకు సంబంధించిన ఎన్నికల సామాగ్రి పంపిణీ కేంద్రాలను ఆయన పరిశీలించారు. అనంతరం కోదాడ డిఆర్సి కేంద్రంలో జరిగిన విలేకరుల సమావేశంలో మాట్లాడారు. ఈనెల 14న(నేడు )జరుగు రెండవ విడత పోలింగ్ సందరరేగా ఎనిమిది ..మిగతా 2లో

www.aakshitha.com
People's voice
అక్షిత
AKSHITHA NATIONAL DAILY



## అల్లం సేవలు జర్నలిజం చరిత్రలో మరువలేనివి



**మొదటి పేజీ తరువాయి...**

నిర్వహించారు. తదనంతరం టీయూడబ్ల్యూజే,టి జె ఎఫ్ భద్రాద్రి కొత్తగూడెం జిల్లా అధ్యక్షులు కల్లోజీ శ్రీనివాస్ మాట్లాడుతూ, అల్లం నారాయణ ప్రెస్ అకాడమీ చైర్మన్‌గా ఉన్న కాలంలో జర్నలిస్టులకు, వారి కుటుంబాలకు అండగా నిలిచారని కొనియాడారు. ముఖ్యంగా కరోనా మహమ్మారి సమయంలో వ్యాధి బారిన పడిన ప్రతి జర్నలిస్టుకు ఆర్థిక సహాయం అందించిన ఘనత అల్లం నారాయణకే దక్కుతుందన్నారు.అదేవిధంగా మ ృతి చెందిన జర్నలిస్టుల కుటుంబాలకు వారి పిల్లల విద్య కోసం ఆర్థిక సహాయం అందించారని తెలిపారు. మీడియా వ ృత్తిలో ఉన్న అర్హులైన ప్రతి జర్నలిస్టుకు అల్లం నారాయణ నాయకత్వంలో అక్రిడేషన్ కార్డులు జారీ అయ్యాయని, తెలంగాణ రాష్ట్రంలో అత్యధిక సంఖ్యలో అక్రిడేషన్లు జారీ చేయించిన ఘనత కూడా ఆయనకే దక్కుతుందని పేర్కొన్నారు.ఈ కార్యక్రమంలో రాష్ట్ర నాయకులు క ృష□ గోవింద్, జిల్లా ప్రధాన కార్యదర్శి ఎం.డి. షఫీ, టెంజు అధ్యక్షులు వట్టి కొండ రవి, జిల్లా సహాయ కార్యదర్శి అచ్చి ప్రభాకర్ రెడ్డి, జిల్లా ప్రచార కార్యదర్శి చింతల చిరంజీవి, టెంజు ఉపాధ్యక్షులు పిట్టల రమేష్, జిల్లా కమిటీ సభ్యులు రామక ృష□, నరేష్, దుర్గ, ప్రవీణ్, ఈశ్వర్, శేఖర్, వీరునాయక్, రాజ్ కుమార్, రాందాస్, నాగరాజు, బీరా రవి, ఖాజా, రవీందర్ తదితరులు పాల్గొన్నారు.

## పటిష్ట పోలీసు బందోబస్తు



**మొదటి పేజీ తరువాయి...**

నిర్వహిస్తామని తెలిపారు. అనంతరం సోన్ మండల కేంద్రంలోని ఎంపీడీవో కార్యాలయంలోని పోలింగ్ సామాగ్రి పంపిణీ కేంద్రాన్ని కలెక్టర్ తనిఖీ చేసి, విధులను జాగ్రత్తగా నిర్వహించాలని అధికారులకు సూచించారు. ఈ కార్యక్రమంలో స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ ఫైజాన్ అహ్మద్, ఆర్డీవో రత్నకళ్యాణి, డీఈవో భోజన్న, ఇతర అధికారులు పాల్గొన్నారు.

## పక్కా ప్రణాళికబద్ధంగా ఉండాలి

**మొదటి పేజీ తరువాయి...**



మండలాల్లో మొత్తం 181 గ్రామ పంచాయతీలకు గాను 23 గ్రామాలు ఏకగ్రీవ%శీ% కాగా మిగిలిన 158 గ్రామ పంచాయతీలో 1460 వార్డులకు ఎన్నికలు నిర్వహించడం జరుగుతుందన్నారు.ఇందుకు గాను 1462 పోలింగ్ స్టేషన్స్ ఏర్పాటు చేయడం జరిగి%శీ%దని, పోలింగ్ సిబ్బంది అందరికీ శిక్షణ ఇచ్చి విధులకు పంపించడం జరుగుతుందన్నారు. పోలింగ్ సిబ్బంది అందరూ డిస్ట్రిబ్యూషన్ సెంటర్ నుండి బయలుదేరి వారికి కేటాయించిన ఆయా గ్రామ పంచాయతీలకు చేరుకొని ప్రణాళిక ప్రకారం పోలింగ్ ఏర్పాట్లు చేసుకుంటారని చెప్పారు. ఉదయం 7 గంటల నుండి మధ్యాహ్నం ఒంటి గంట వరకు పోలింగ్ నిర్వహించడం జరుగుతుందని, అందుకోసం ప్రజలందరూ తమ ఓటు హక్కు వినియోగించుకోవాలని కోరారు. అదేరోజు మధ్యాహ్నం 2 గంటల నుండి అదే గ్రామ పంచాయతీల్లో కౌంటింగ్ ప్రక్రియ ప్రారంభమవుతుందని, సర్పంచు,వార్డు సభ్యుల ఫలితాలను సంబంధిత స్టేజ్ -%××% ఆర్వోల ఆధ్వర్యంలో డిక్లరేషన్ చేసి ఫలితాలు వెల్లడిస్తారన్నారు.ఇన్ డైరెక్ట్ పద్ధతిలో ఉప సర్పంచ్ ఎన్నిక నిబంధనల ప్రకారం పూర్తి చేస్తారని తెలిపారు. ప్రజాస్వామ్య బద్ధంగా ఎన్నికల కమిషన్ ఆదేశాల మేరకు ప్రశాంతమైన వాతావరణంలో ఎన్నికలు నిర్వహించుటకు ప్రతి ఒక్కరు సహకరించాలని కలెక్టర్ అన్నారు.ఈ కార్యక్రమంలో కోదాడ ఆర్డిఓ సూర్యనారాయణ, ఎంపీడీవో ఇషాక్ హుస్సేన్, తాసిల్దార్ వాజిద్ అలీ తదితరులు పాల్గొన్నారు.

# నిర్లక్ష్యానికి తావివ్వొద్దు

**మొదటి పేజీ తరువాయి...**



నిర్వహించాలని, ఎలాంటి వివాదాలకు, నిర్లక్ష్యానికి తావివ్వొద్దని పోలింగ్, కౌంటింగ్ అధికారులు, సిబ్బందితో చెప్పారు. ముఖ్యంగా పోలైన బ్యాలెట్ ల భద్రత, బాధ్యత పూర్తిగా స్టేజ్ - 2 రిటర్నింగ్ ఆఫీసర్ పై ఉందని అన్నారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ కౌంటింగ్ విషయంలో తీసుకోవాల్సిన జాగ్రత్తలను,రీ కౌంటింగ్ ప్రక్రియను అడిగి తెలుసుకున్నారు. రీకౌంటింగ్, ఇతర విషయాలపై సూచనలు చేశారు. ఎన్నికల సంఘం నిర్దేశించిన సమయానికి కౌంటింగ్ ను ప్రారంభించాలని, ఫలితాల వెల్లడికి జాప్యం చేయవద్దని, ఎవరి అనుమతి కోసం ఆగవద్దని, ఎన్నికల నిబంధనల ప్రకారం రిజల్ట్ వెల్లడి చేయాలని అన్నారు. పోలింగ్ సిబ్బంది, కౌంటింగ్ అధికారులు, సిబ్బంది పూర్తి బాధ్యతతో పనిచేయాలని, ఏ ఒక్క వ్యక్తికి అనుకూలంగా, లేదా పార్టీకి అనుకూలంగా ఉండకూడదని, ఎవరైనా తప్పు చేస్తే క్రిమినల్ కేసులు నమోదు చేయడం జరుగుతుందని



హెచ్చరించారు. ఆదివారం ఎన్నికలు జరగనున్న 10 మండలాల్లోని 250 పోలింగ్ కేంద్రాల లోకేషన్లలో వెబ్ కాస్టింగ్ ఏర్పాటు చేశామని చెప్పారు. స్టేజి-2 ఆర్ వోలు కౌంటింగ్ పూర్తి అయిన తర్వాత పోలైన బ్యాలెట్ పత్రాలను భద్రపరిచే బాధ్యత వారిదేనని, దగ్గరలోని ఎస్టీవోలో జమ చేసే వరకు వారే భాద్యత వహించాలని తెలిపారు. సుమారు 5000 మంది సిబ్బంది సేవలను 2 వ విడత పోలింగ్ లో వినియోగించుకుంటున్నామని, వెబ్ కాస్టింగ్ తో పాటు, మైక్రో అబ్జర్వర్లను ఏర్పాటు చేశామని, జిల్లా ఎస్పీ ఆధ్వర్యంలో పటిష్ట పోలీసు బందోబస్తు ఏర్పాటు చేసినట్లు తెలిపారు. దూరంగా ఉండే పోలింగ్ కేంద్రాలకు ముందుగానే మెటీరియల్ ను పంపించే ఏర్పాటు చేశామని, అంతేకాక పెద్ద మండలాలైన దామరచర్ల ,నెరేడుగొమ్ము వంటి మండలాలలో పెద్ద గ్రామపంచాయతీలకు జిల్లా స్థాయి అధికారులను పర్యవేక్షణకు నియమించడం జరిగిందని, ఆదివారం నాటి పోలింగ్, కౌంటింగ్ లను సరైన సమయంలో పూర్తి చేసేందుకు చర్యలు తీసుకుంటున్నామని ఆమె వెల్లడించారు.

కాగా ఈనెల 14 న 2 వ విడత మిర్యాలగూడ డివిజన్లోని అడవిదేవులపల్లి, అనుముల, దామరచర్ల, మాడుగులపల్లి, మిర్యాలగూడ, నిడమనూరు, పెద్దవూర, తిరుమలగిరి సాగర్, త్రిపురారం, వేములపల్లి మండలాల్లోని 2418 పోలింగ్ కేంద్రాల పరిధిలో రెండవ విడత గ్రామపంచాయతీ ఎన్నికలు జరగనున్నాయి. ఇందుకుగాను 2898 మంది పిఓలు ,3334 మంది ఓపిఓ లను మించడం జరిగింది.

మిర్యాలగూడ సబ్ కలెక్టర్, స్థానిక సంస్థల ఇంచార్జ్ అదనపు కలెక్టర్ నారాయణ అమిత్, జిల్లా పంచాయతీ అధికారి వెంకయ్య, జెడ్పి సీఈవో శ్రీనివాసరావు, తహసిల్దార్, ఎంపీడీవో, తదితరులు జిల్లా కలెక్టర్ వెంట ఉన్నారు.

# పొరపాట్లకు తావివ్వొద్దు

**మొదటి పేజీ తరువాయి...**

చేశారు. హ్యాండ్ బుక్ లో పొందుపర్చిన అంశాలను క్షుణ□ంగా చదివి పోలింగ్ విధులపై స్పష్టమైన అవగాహన ఏర్పర్చుకోవాలన్నారు. ఎలాంటి పొరపాట్లకు తావులేకుండా సజావుగా





పోలింగ్, కౌంటింగ్ ప్రక్రియ పూర్తి చేయాలని సూచించారు. శిక్షణ తరగతులను చక్కగా ఆకళింపు చేసుకోవాలని, ఎన్నికల సంఘం మార్గదర్శకాలు, నిబంధనల గురించి తెలుసుకోవాలని అన్నారు. అనంతరం సిబ్బందికి భోజన వసతిని ఆయన పర్యవేక్షించారు.

### విధివిధానాలపై అవగాహన

పీవోలు చేపట్టాల్సిన చర్యలు, నిర్వర్తించాల్సిన బాధ్యతల గురించి కలెక్టర్ క్లుప్తంగా వివరించారు. ఎన్నికల ప్రవర్తన నియమావళిని సమర్థవంతంగా అమలు చేయాలని ఆదేశించారు. తప్పులు జరిగితే క్రమ శిక్షణ చర్యలకు గురికావాల్సి ఉంటుందని హెచ్చరించారు. ఓటరు జాబితాలో పేరు ఉంటేనే ఓటు హక్కు వినియోగించుకునేందుకు అనుమతించాలన్నారు. సమయ పాలన పక్కాగా పాటించాలని, డిస్ట్రిబ్యూషన్ సెంటర్ల నుండి పోలింగ్ మెటీరియల్ తీసుకునే సమయంలో జాగ్రత్తగా పరిశీలించుకోవాలని పేర్కొన్నారు. శిక్షణ తరగతులలో, డిఆర్డిఓ పిడి నాగిరెడ్డి, ఎమ్మార్వో దశరథ ఎంపీడీవో జలంధర్ రెడ్డి, ఆర్వోలు, పివోలు అధికారులు తదితరులు పాల్గొన్నారు..

# సమన్వయంతో పని చేయాలి

**రెండో విడత ఎన్నికలపై సమీక్ష**

**జహీరాబాద్, మొగుడంపల్లి డీఆర్సీల సందర్శనలో భద్రతా ఏర్పాట్ల పరిశీలన..**

**పోలింగ్ కేంద్రాల వద్ద 100 మీటర్ల నిబంధన కఠిన అమలు**

**జిల్లా ఎస్పీ పారితోష్ పంకజ్**





**నారాయణఖేడ్,అక్షిత ప్రతినిధి :** రేపు జరగబోయే జిల్లా వ్యాప్తంగా 10-మండలాలలో జరగనున్న రెండవ విడత ఎన్నికలలో భాగంగా ఈ రోజు జహీరాబాద్, మొగుడంపల్లి డీఆర్సీ సెంటర్లను సందర్శించిన జిల్లా ఎస్పీ పరితోష్ పంకజ్ ఎన్నికల విధులకు వెళుతున్న సిబ్బంది, రూట్ మొబైలు అధికారులకు పలు సూచనలు చేశారు. ఈ సందరరేగా ఎస్పీ మాట్లాడుతూ..



ప్రశాంత వాతావరణంలో ఎన్నికలను నిర్వహించేదుకు అన్నిరకాల భద్రత ఏర్పాట్లను చేసినట్లు వివరించారు. ఎన్నికల విధులలో సిబ్బంది చేయవలసినా, చేయకూడని విధుల గురించి ముఖ్యమైన అంశాలను ప్రస్తావిస్తూ.. డీఆర్సీ సెంటర్ నుండి బయలుదేరి తిరిగి రేపు డీఆర్సీ సెంటర్ కు వచ్చే వరకు పోలింగ్ సిబ్బందికి, బ్యాలెట్ బాక్స్ లకు రక్షణను కల్పించాలని అన్నారు. పోలింగ్ కేంద్రానికి చేరుకున్న తరువాత పోలింగ్ కేంద్రానికి అన్ని దారులలో 100 మీటర్ల దూరంలో వైట్ లైన్ లేదా సున్నపు ముగ్గ వేయించుకోవాలని, 100 మీటర్స్ లోపల ఎలాంటి ప్రచారాలకు అనుమతించకూడదని అన్నారు.

ఎన్నికల విధులలో అప్రమత్తంగా ఉండి, ఏ చిన్న సమస్య తలెత్తినా వెంటనే సీనియర్ అధికారులకు సమాచారం అంధించాలే కానీ ఎలాంటి తొందరపాటు నిర్ణయాలను తీసుకోకూడదని అన్నారు. ఎన్నికలు ప్రశాంతంగా, పారదర్శకంగా జరిగేందుకు అన్ని శాఖలతో సమన్వయంతో పని చేయాలని సిబ్బందికి సూచించడం జరిగింది.

జిల్లా ప్రజలు ఎలాంటి ప్రలోభాలకు లోను కాకుండా మీ ఓటు హక్కును వినియోగించకోవాలని ఎస్పీ సూచించారు. ఈ విజిటింగ్ లో ఎస్పీ వెంబడి జహీరాబాద్ డిఎస్పీ సైదా నాయక్, జహీరాబాద్ టౌన్ ఇన్స్పెక్టర్స్ శివలింగం, తదితరులు ఉన్నారు.

## ఓటర్లను ఆకట్టుకునేలా

# గ్రీన్ పోలింగ్ కేంద్రాల ఏర్పాటు

**జిల్లా ఎన్నికల అధికారి, కలెక్టర్ డాక్టర్ సత్య శారద**






**వరంగల్, అక్షిత బ్యూరో:** వరంగల్ జిల్లాలో రెండో విడతలో ఆదివారం జరగనున్న ఎన్నికలకు పలు పోలింగ్ కేంద్రాలను గ్రీన్ పోలింగ్ కేంద్రాలుగా సిద్ధం చేసినట్లు జిల్లా ఎన్నికల అధికారి, కలెక్టర్ డాక్టర్ సత్య శారద తెలిపారు.

ఈ సందరరేగా జిల్లాలో రెండో విడతలో ఈ నెల 14వ తేదీన ఆదివారం జిల్లాలోని నాలుగు మండలాల్లో నిర్వహించనున్న గ్రామపంచాయతీ ఎన్నికల సందరరేగా ప్రతి మండలానికి రెండు చొప్పున హరిత (గ్రీన్) పోలింగ్ కేంద్రాలను ఏర్పాటు చేశారు. గ్రీన్ పోలింగ్ కేంద్రాల్లో ఓటర్లను ఆకుపచ్చని తోరణాలతో స్వాగతం పలుకుతూ గ్రీన్ మ్యాట్లు వేశారు. ఈ పోలింగ్ కేంద్రాల ముందు







ఓటర్లను ఆకట్టుకునే విధంగా ముగ్గులు వేశారు. అదేవిధంగా వయో వృద్ధులు, దివ్యంగుల సౌకర్యం కొరకు విల్ చైర్ లను ఏర్పాటుచేశారు.

ఈ మేరకు గీసుకొండ మండలం: గీసుకొండ, గంగాదేవిపల్లి పోలింగ్ కేంద్రాలు,దుగ్గొండి మండలం: వెంకటాపూర్, దేశాయిపల్లి పోలింగ్ కేంద్రాలు, నల్లబెల్లి మండలం: నల్లబెల్లి సుమంగళి ఫంక్షన్ హోల్, నందిగామ పోలింగ్ కేంద్రాలు, సంగెం మండలం: సంగెం జడ్పీ హై స్కూల్, మొండ్రాయి పోలింగ్ కేంద్రాలు ఓటర్లను ఆకట్టుకునేలా హరిత పోలింగ్ కేంద్రాలుగా తీర్చిదిద్దినట్లు కలెక్టర్ తెలిపారు. ఆహ్లాదకరమైన, వాతావరణంలో తమ ఓటు హక్కును వినియోగించు కోవాలని ఓటర్లను కలెక్టర్ కోరారు.

## జనరల్ స్థానాల్లో బీసీలను గెలిపించండి




**మహబూబ్ నగర్,అక్షిత ప్రతినిధి:** నేడు జరగనున్న రెండో దశ స్థానిక సంస్థల ఎన్నికల్లో బీసీలు అత్యధిక స్థానాలలో గెలిపించాలని జనరల్ స్థానాలలో మొదటి విడత ఎన్నికల్లో ఏ విధంగా అయితే అత్యధిక స్థానాలు గెలిచారో అదే విధంగా ఈ విడతలో కూడా అత్యధికంగా సర్పంచులుగా గెలిచి బీసీల సత్తా ఏంటో నిరూపించాలని బీసీ సమాజ్ రాష్ట్ర కార్యదర్శి మరియు ఉమ్మడి మహబూబ్ నగర్ జిల్లా అధ్యక్షుడు మోడల శ్రీనివాస్ సాగర్ ఒక ప్రకటనలో కోరారు. అన్ని పార్టీలకు బీసీల పట్ల చిత్తశుద్ధి లేదు కాబట్టి 42 శాతం రిజర్వేషన్లు ఇస్తామని ప్రకటించి మోసం చేసిన ప్రభుత్వాలకు తగిన బుద్ధి చెప్పాలని, భవిష్యత్తులో జరగబోవు ఎంపీటీసీ ,జెడ్పిటిసి, మున్సిపాలిటీ, కార్పొరేషన్లలో బీసీలకు అత్యధిక సీట్లు ఇచ్చే విధంగా ఈ ఎన్నికల్లో మన బలం నిరూపించుకోవాలని తెలిపారు. బీసీ వాదం ఉన్న వ్యక్తిని, అగ్రవరా▯ల ప్రోత్సాహం లేకుండా ఉన్న వారిని గెలిపించుకుంటే భవిష్యత్తు బీసీ ఉద్యమంలో రాజకీయంగా ముందుకు పోయేందుకు ఇప్పుడు గెలిచే సర్పంచులకు మంచి అవకాశమన్నారు.. తెలంగాణ ముఖచిత్రాన్ని మార్చే ఈ స్థానిక సంస్థల ఎన్నికల్లో బీసీ లందరూ చైతన్యంతో ఆత్మగౌరవ ఉద్యమంగా భావించి మన ఓట్లు మనకే వేసుకుని ఎక్కువ మందిని గెలిపించుకోవాలని శ్రీనివాస్ సాగర్ కోరారు.

## భారీ బందోబస్త్ నడుమ ఎన్నికలు: సిపి



**వరంగల్, అక్షిత బ్యూరో:** పంచాయితీ మొదటి విడత ఎన్నికలను ప్రశాంతంగా నిర్వహించేందుకు పకడ్బందీ ఏర్పాట్లు చేసినట్లుగా వరంగల్ పోలీస్ కమిషనర్ తెలిపారు. రేపు వరంగల్ పోలీస్ కమిషనరేట్ పరిధిలో వివిధ మండలాల్లో జరిగే మొదట విడత గ్రామ పంచాయితీ ఎన్నికల బందోబస్తు నిర్వహణ కోసం 1894 మంది పోలీసులను వినియోగించడం జరుగుతోందని ఇందులో ముగ్గురు డిసిపిలతో పాటు ఐదుగురు అదనపు డిసిపిలు, ఏసిపిలు, 18మంది ఇన్స్పెక్టర్లు,32మంది ఎస్.ఐలు, 120 మంది ఏ.ఎస్.ఐ/హెడ్ కానిస్టేబుళ్ళు, 333, కానిస్టేబుళ్ళు 1133, హోంగార్డ్స్ 258 మంది వీరితో పాటు డిస్ట్రిక్ట్ గార్డ్స్, బాంబ్ డిస్పోజబుల్ విభాగాలకు చెందిన సిబ్బంది విధులు నిర్వహిస్తున్నారని. ఎన్నిక వేళ అదనపు డిసిపి స్థాయి పర్యవేక్షణలో స్పెషల్ స్ట్రైకింగ్ ఫోర్స్ నియమించడం జరిగిందని, ఎన్నికలు జరిగే ప్రతి మండలానికి ఒక ఏసిపి స్థాయి అధికారిని ఇంచార్జ్‌గా వుంటారని. రూటు మొబైల్స్ టీంలు, షాడో పార్టీలు,ప్రతి పోలింగ్ కేంద్రంలో ఒక ఎస్.ఐ/ఏ.ఎస్.ఐతో పాటు హెడ్ కానిస్టేబుళ్ళు, కానిస్టేబుళ్ళు, హోంగార్డులు విధులు నిర్వహిస్తారని,ఓటర్ల లెక్కింపు సమయంలో పోలింగ్ కేంద్రం వద్ద ప్రత్యేక బందోబస్తు ఏర్పాటు చేయడంతో, మొబైల్ పార్టీలు నిరంతరం పెట్రోలింగ్ పోలీస్ బ ృందాలు పెట్రోలింగ్ నిర్వహిస్తారని పోలీస్ కమిషనర్ వెల్లడిరచారు.ఎన్నిక వేళ ఎవరైన ఎన్నికలకు విఘాతం కలిగించే విధంగా ఎలాంటి చర్యలకు పాల్పడిన వారిపై చట్టపరమైన చర్యలు తీసుకోవడం జరుగుతుందని. ఇలాంటి చర్యలకు ఎవరైన పాల్పడుతున్నట్లుగా సమచారం అందితే తక్షణమే పోలీసులకు సమచారం అందించాలని వరంగల్ పోలీస్ కమిషనర్ ప్రజలకు సూచించారు.

## పేదలకు మెరుగైన వైద్యం

**ప్రభుత్వ ఆసుపత్రుల బలోపేతమే లక్ష్యం**

**ఎమ్మెల్యే యెన్నం శ్రీనివాస్ రెడ్డి**



**మహబూబ్ నగర్,అక్షిత ప్రతినిధి :** పేద ప్రజలకు నాణ్యమైన, అందుబాటులో ఉండే వైద్య సేవలు అందించడమే కాంగ్రెస్ ప్రభుత్వ ప్రధాన లక్ష్యమని ఎమ్మెల్యే యెన్నం శ్రీనివాస్ రెడ్డి పేర్కొన్నారు. ప్రభుత్వ ఆసుపత్రులే పేదల పాలిట నమ్మకమైన ఆశ్రయంగా మారాలన్న దిశగా తమ ప్రయత్నాలు కొనసాగుతున్నాయని తెలిపారు. మహబూబ్ నగర్ నగరంలోని ప్రభుత్వ జనరల్ ఆసుపత్రిని ఆయన సందర్శించి, మహబూబ్ నగర్ నియోజకవర్గానికి చెందిన నవజాత శిశువుల తల్లులకు ప్రత్యేకంగా రూపొందించిన యెన్నం హెల్త్ కిట్‌లను పంపిణీ చేశారు. ప్రసవానంతరం తల్లులు, శిశువులకు అవసరమయ్యే కీలక వస్తువులు ఈ హెల్త్ కిట్‌లలో పొందుపరిచినట్లు తెలిపారు. తల్లి%--%శిశు ఆరోగ్య పరిరక్షణే సమాజ భవిష్యత్తుకు పునాది అని ఎమ్మెల్యే పేర్కొన్నారు. ఈ సందర్భంగా ఆసుపత్రిలో రోగులకు అందుతున్న వైద్య సేవలు, చికిత్స విధానాలు, సిబ్బంది పనితీరును ఆయన సమీక్షించారు. వైద్యులు, నర్సులు, సిబ్బంది సేవలను అభినందిస్తూ, ప్రజలకు మరింత మెరుగైన సేవలు అందేలా అప్రమత్తంగా ఉండాలని సూచించారు. అత్యవసర చికిత్సలు, మందుల లభ్యత, పరీక్షల నిర్వహణ వంటి అంశాలపై ఆర్ఎంఓ డాక్టర్ శ్వేత , డాక్టర్ అర్చన తో చర్చించారు. ఆసుపత్రిలో వైద్య పరికరాల కొరత లేకుండా అవసరమైన అన్ని పరికరాల జాబితాను సిద్ధం చేసి, వెంటనే తన దృష్టికి తీసుకురావాలని ఆదేశించారు. ప్రభుత్వ సహకారంతో పాటు తనవంతు ప్రయత్నాలతో కూడా ఆసుపత్రి అభివృద్ధికి నిధులు సమకూర్చేందుకు కృషి చేస్తామని ఎమ్మెల్యే హామీ ఇచ్చారు. హాస్పిటల్ డెవలప్మెంట్ కమిటీ సభ్యులు బెజ్జుగం రాఘవేందర్ చేసిన విజ్ఞప్తికి స్పందిస్తూ, రోగులతో పాటు ఆసుపత్రికి వచ్చే సహాయకులు ఎదుర్కొంటున్న ఇబ్బందులను దృష్టిలో ఉంచుకుని, ప్రత్యేక టాయిలెట్ల నిర్మాణానికి చర్యలు తీసుకుంటామని తెలిపారు. అలాగే వారికి స్నాన సౌకర్యం కల్పించేందుకు వాటర్ ట్యాంక్ ఏర్పాటు చేస్తామని స్పష్టం చేశారు. ప్రభుత్వ జనరల్ ఆసుపత్రిని అన్ని విధాలా బలోపేతం చేసి, పేద ప్రజలకు కార్పొరేట్ స్థాయి వైద్య సేవలకు సమానమైన చికిత్స అందించడమే తమ లక్ష్యమని ఎమ్మెల్యే యెన్నం శ్రీనివాస్ రెడ్డి తెలిపారు. ఈ కార్యక్రమంలో మాజీ మున్సిపల్ కౌన్సిలర్లు సయ్యద్ మోసిన్, షేక్ ఉమర్ తదితరులు పాల్గొన్నారు.

## ప్రజలకు రుణపడి ఉంటాను

**ధనలక్ష్మి చందర్ గౌడ్**



**ఆత్మకూర్(ఎం)అక్షిత న్యూస్:** ఆత్మకూర్ గ్రామ బిఆర్ఎస్ పార్టీ సర్పంచ్ గా గెలుపొందిన అభ్యర్థి బీసు ధనలక్ష్మి చందర్ గౌడ్ నా గెలుపుకు సహకరించిన గ్రామ ప్రజలకు నాయకులకు కార్యకర్తలకు ప్రత్యేక ధన్యవాదాలు తెలియజేశారు, ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గ్రామానికి సేవ చేయడానికి పదవి వరించిందని అన్నారు, గ్రామాన్ని అభివృద్ధి పథంలో నడిపిస్తానని గ్రామ ప్రజలు ఆశీర్వదించి అవకాశం ఇచ్చినందుకు ప్రత్యేక కృతజ్ఞతలు తెలియజేశారు,

# పకడ్బందీగా ఎన్నికల ప్రక్రియ



**మిర్యాలగూడ, అక్షిత ప్రతినిధి :** మిర్యాలగూడ రెవిన్యూ డివిజన్ పరిధిలోనీ 10 గ్రామపంచాయతీల్లో ఆదివారం జరిగే పంచాయతీ ఎన్నికల సమర్థవంతంగా నిర్వహించాలని మిర్యాలగూడ సబ్ కలెక్టర్ ఎం.నారాయణ్ కోరారు. శనివారం డివిజన్ లోనీ 10 ఎన్నికల సామాగ్రి పంపిణీ, కేంద్రాలను పరిశీలించారు. మిర్యాలగూడ ప్రభుత్వ జూనియర్ కళాశాల ఆవరణలోని మిర్యాలగూడ మండల ఎన్నికల సామాగ్రితో గ్రామాలకు వెళ్లనున్న పిఓలు, ఏపీఓల సమావేశంలో ఆయన మాట్లాడుతూ ఎన్నికల అధికారులు ఎన్నికలను సజావుగా నిర్వహించాలని ఆయన కోరారు. నిష్పక్షపాతంగా పారదర్శకంగా నిర్వహించాలని ఆయన కోరారు. పంపిణీ కేంద్రాల్లో బ్యాలెట్ బాక్సులు, బ్యాలెట్ పేపర్లు తదితర సామాగ్రి, సిబ్బందికి భోజన ఏర్పాట్లు పరిశీలించారు, భోజనం ఎలా ఉందనీ అడిగి తెలుసుకున్నారు. అనంతరం విలేఖరులతో మాట్లాడుతూ మిర్యాలగూడ డివిజన్ లో 250 గ్రామపంచాయతీలకు జరగనున్న ఎన్నికలకు శిక్షణ పూర్తి చేసుకున్న 250 ఆర్ఓలు 6,000 మంది పోలింగ్ అధికారులు, సిబ్బంది విధుల్లో ఉంటారన్నారు. పోలింగ్ కేంద్రాల్లో దోమల నివారణకు ఒడోమాస్ బత్తిలు ఏర్పాటు చేస్తున్నామని ఆయన తెలిపారు. 150 మంది జోనల్ ఆఫీసర్లు ఎన్నికల సరళిని పరిశీలిస్తారని ఆయన తెలిపారు. 1500 మంది పోలీసు సిబ్బంది బందోబస్తులో ఉంటారన్నారు. సమస్యాత్మక, అతి సమస్యాత్మక గ్రామాల్లో ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు స్ట్రైకింగ్ టీం ఉంటుందన్నారు. పోలింగ్ కేంద్రాల్లో వెబ్ కాస్టింగ్ ఏర్పాటు చేస్తున్నామన్నారు. ఏర్పాట్లు సక్రమంగా ఉన్నాయనీ ఆయన తెలిపారు. కార్యక్రమంలో నోడల్ ఆఫీసర్, జిల్లా వ్యవసాయ అధికారి శ్రవణ్ కుమార్, సబ్ కలెక్టరేట్ డిఏఓ శ్రీనివాస్ శర్మ, మండల స్పెషల్ ఆఫీసర్ డాక్టర్ జూలకంటి వెంకట్ రెడ్డి, ఎంపీడీఓ ఎం.శేషగిరిశర్మ, ఎంపిఓ మాతంగి రమేశ్, మోటార్ వెహికల్ ఇన్స్పెక్టర్లు చంద్రశేఖర్, లావణ్య, ఎంఇఓ ఎల్. బాలునాయక్ లున్నారు.

## ప్రశాంతంగా నవోదయ పరీక్ష





**నిర్మల్, అక్షిత ప్రతినిధి :** నిర్మల్ జిల్లాలో శనివారం జరిగిన నవోదయ ప్రవేశ పరీక్ష ప్రశాంతంగా జరిగిందని నిర్మల్ జిల్లా విద్యాశాఖ అధికారి దర్శనం భోజన్న తెలియజేశారు. ఉదయం 11:30 నుండి పగలు 1. 30 వరకు జరిగిన ఈ పరీక్షకు జిల్లాలో 1552 మంది విద్యార్థులకు గాను 1278 మంది విద్యార్థులు హాజరుకాగా 274 మంది విద్యార్థులు గైరాజరయ్యారని , హాజరు శాతం 82.3% గా కలదని వెల్లడించారు. నిర్మల్ పట్టణంలో సెయింట్ థామస్ ,వాసవి, విజయ హై స్కూల్ పాఠశాలల్లో, బైంసా పట్టణంలో ఆల్ ఫోర్స్, వేదం, వాసవి పాఠశాలల్లో ఈ పరీక్ష జరిగినట్లు పేర్కొన్నారు. పరీక్ష పకడ్బందీగా, కట్టుదిట్టంగా నిర్వహించినట్లు తెలియజేశారు. పరీక్ష నిర్వహణను కాగజ్ నగర్ నవోదయ విద్యాలయానికి చెందిన అధ్యాపకులు సెంటర్ లేవల్ అబ్జర్వర్ లుగా వ్యవహరించరని తెలిపారు .నిర్మల్ పట్టణంలోని సెయింట్ థామస్ పరీక్ష కేంద్రాన్ని సందర్శించి పరీక్ష నిర్వహణ తీరును పరిశీలించినట్లు వెల్లడించారు. జిల్లాలోని నవోదయ పరీక్ష కేంద్రాలను నిర్మల్ జిల్లా ప్రభుత్వ పరీక్షల సహాయక కమిషనర్ ముడారపు పరమేశ్వర్ సందర్శించినట్లు తెలిపారు.

## సమస్యాత్మక పోలింగ్ కేంద్రాల వద్ద ప్రత్యేక నిఘా ఏర్పాటు చేసుకోవాలి

**జగన్నాధపురం పోలింగ్ కేంద్రాలను పరిశీలించిన సి ఐ డి డి ఎస్ పి రంగారావు**



**అక్షిత న్యూస్ మునగాల:** తెలంగాణ రాష్ట్ర వ్యాప్తంగా గ్రామపంచాయతీ ఎన్నికలను మొదటి విడత పూర్తి చేసుకుని రెండో విడత ఎన్నికల జరుగు ప్రాంతాలను శనివారం నాడు సిఐడి డి.ఎస్.పి రంగారావు పోలింగ్ కేంద్రాలను పరిశీలించారు. పంచాయతీ ఎన్నికల నేపథ్యంలో సమస్యాత్మక వ్యక్తులను గుర్తించి వారిపై ప్రత్యేక నిఘా ఏర్పాటు చేసుకోవాలని సూచించారు.క్రిటికల్ పోలింగ్ కేంద్రాల వద్ద విధులు నిర్వర్తించే అధికారులు,సిబ్బంది అప్రమత్తంగా ఉండాలని సూచించారు.ఈ సందర్భంగా సబ్ డివిజన్లోని పోలీస్ స్టేషన్ల పరిధిలోని పంచాయతీల వారీగా ప్రస్తుత పరిస్థితిని అడిగి తెలుసుకున్నారు. అన్ని పోలింగ్ కేంద్రాల వద్ద పటిష్టమైన బందోబస్తును ఏర్పాటు చేయాలని సూచించారు. ప్రజలు నిరర్భయంగా తమ ఓటు హక్కును వినియోగించుకునే విధంగా ప్రతి పోలింగ్ కేంద్రం వద్ద బందోబస్తు విధులను నిర్వర్తించే అధికారులు,సిబ్బంది భాద్యతాయుతంగా మెలగాలని తెలిపారు.ఎన్నికల నియమాలని కచ్చితంగా పాటించాలని సూచించారు.ఏవైనా సమస్యలు తలెత్తితే వెంటనే తమ దృష్టికి తీసుకురావాలని సూచించారు.ఓటర్లను ప్రలోభ పెట్టే విధంగా ప్రవర్తించే వ్యక్తులపై ఎన్నికల నియమావళి ప్రకారం కేసులు నమోదు చేయాలని సూచించారు.

# రాజకీయ సమీకరణలో భాగంగా తెలంగాణకు విచ్చేసిన మాజీ సీఎం అఖిలేష్ యాదవ్ ..

### ఘన స్వాగతం పలికిన బిసి ఐక్య వేదిక అధ్యక్షుడు భేరి రామచందర్ యాదవ్..



**శేరిలింగంపల్లి అక్షిత ప్రతినిధి..** ఉత్తర ప్రదేశ్ మాజీ ముఖ్యమంత్రి డైనమిక్ లీడర్ టైగర్ అఖిలేష్ యాదవ్ రాజకీయ సమీకరణ కోసం తెలంగాణ రాష్ట్రానికి వచ్చిన సందరరేగా స్వాగతం పలికి అక్కున చేర్చుకున్న బీసీ నాయకులు అంజన్ కుమార్ యాదవ్ తలసాని శ్రీనివాస్ యాదవ్ ఎంపీ గడ్డం శ్రీనివాస్ యాదవ్ బీసీ ఐక్యవేదిక తెలంగాణ రాష్ట్ర అధ్యక్షులు బేరి రామచంద్ర యాదవ్. మాజీ ముఖ్యమంత్రి ఉత్తర ప్రదేశ్ టైగర్ అఖిలేష్ యాదవ్ తెలంగాణ రాష్ట్ర పర్యటనకు రావడం రాజకీయ సమీకరణలు ,అందరినీ ఏకం చేసే క్రమంలో తలసాని శ్రీనివాస్ యాదవ్ అంజన్ కుమార్ యాదవ్ కేటీఆర్ హరీష్ రావు అన్ని పార్టీల నాయకులను కలవడం జరిగింది. బి సి ఐక్యవేదిక అధ్యక్షులు బేరి రామచంద్రయాదవ్ దగ్గరుండి అఖిలేష్ యాదవ్ ప్రకటించిన

బీసీ ముఖ్యమంత్రి తెలంగాణలో కూడా రావడానికి కృషిచేసి పూర్తి సంపూర□ మద్దతు తెలిపాలని విజ్ఞప్తి చేయడం జరిగింది. మొదటగా కాంగ్రెస్ అలయన్స్ గ్రూప్ అయినా ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ని అంజన్ కుమార్ యాదవ్ మాజీ ఎంపీ అనిల్ కుమార్ యాదవ్ రాజ్యసభ సభ్యులు ముఖ్యమంత్రి ని మర్యాదపూర్వకంగా కల్పించడం జరిగింది. టిఆర్ఎస్ కేటీఆర్ హరీష్ రావులను



తలసాని శ్రీనివాస్ యాదవ్ దగ్గరుండి కల్పించడం జరిగింది. అఖిలేష్ యాదవ్ కి సాదరంగా స్వాగతం పలికి శుభాకాంక్షలు తెలియజేసి వెంట ఉండి బేరి రామచంద్ర యాదవ్ ముఖ్యమంత్రి ని ప్రతిపక్ష లీడర్స్ కేటీఆర్ హరీష్ రావు గడ్డం శ్రీనివాస్ యాదవ్ ని అనేకమంది పెద్దలను కలిపించి 80 శాతం ఉన్న బహుజనులు బీసీ ఎస్సీ ఎస్టీ మైనార్టీ బీసీ ముఖ్యమంత్రి అయ్యేవరకు మేము పోరాటం చేస్తున్నామని పోరాటానికి బీసీ నాయకునిగా అఖిలేష్ యాదవ్ కూడా సంపూర□ సహకారం మద్దతుప్రకటించాలని బేరి రామచందర్ యాదవ్ విన్నవించుకున్నారు, అఖిలేష్ యాదవ్ కూడా అనుకూలంగా స్పందించి ఏ పార్టీ గెలిచిన బీసీ ముఖ్యమంత్రి రావడం ఖాయం ఒకవేళ హంగ్ అసెంబ్లీ వస్తే ముఖ్యపాత్ర బీసీలదే ఉంటుందని నాకు చేతనేనంత సహాయం మద్దతు చేస్తానని బేరి రామచందర్ యాదవ్ కి హామీ ఇవ్వడం జరిగింది. తెలంగాణ రాష్ట్రంలో ఒక ప్రణాళిక ద్వారా బీసీలందరిని ఏకం చేసి చైతన్యం చేస్తూ 54 శాతం ఉన్న బీసీలను అసెంబ్లీ పార్లమెంట్లో కూడా కనీసం 50% ఎంపీ ఎమ్మెల్యే సీట్లు గెలిచేప్రణాళిక సిద్ధం చేశామని అఖిలేష్ యాదవ్ సాక్షిగా, తలసాని శ్రీనివాస్ యాదవ్, అంజన్ కుమార్ యాదవ్ , గడ్డం శ్రీనివాస్ యాదవ్ అదే రకంగా బీసీ నాయకులందరూ పార్టీలకతీతంగా బీసీ ఉద్యమానికి మద్దతు పలకాలని కోరడం జరిగింది.

అఖిలేష్ యాదవ్ పార్లమెంటులో ప్రతిపక్ష పార్టీ రెండవ అత్యధిక సీట్లు 37 సీట్లు గెలుచుకున్నందున ముందు ముందు ఆల్ ఇండియా చిన్న పార్టీలందరినీ ఏకం చేయాలని ఆయన రాజకీయ పర్యటన సారాంశం కనబడుతోంది.బీసీ ఐక్యవేదిక అధ్యక్షునిగా బేరి రామచంద్ర యాదవ్ ప్రకటన చేస్తూ తలసాని శ్రీనివాస్ యాదవ్, అంజన్ కుమార్ యాదవ్ బీసీ నాయకులు అందరూ మీ మీ పార్టీలో ఉన్న కూడా ప్రత్యక్షంగా పరోక్షంగా బీసీ ఐక్యవేదికకు మద్దతు ప్రకటించాలని అఖిలేష్ ముందే వాళ్లను కోరడం జరిగింది.బీసీ వేదిక నాయకులు అఖిలేష్ యాదవ్ వెంటనే విజయవంతంగా చేయడం జరిగింది. అఖిలేష్ యాదవ్‌కు స్వాగత సత్కారాలు అందించినవారు అంజన్ కుమార్ యాదవ్ తలసాని శ్రీనివాస్ యాదవ్ అనిల్ కుమార్ యాదవ్ ఐక్యవేదిక బేరి రామచంద్ర యాదవ్, గడ్డం శ్రీనివాస్ యాదవ్, బీసీ యూత్ అధ్యక్షులు కుమార్ యాదవ్,కార్యదర్శి హరికృష□ చారి బీసీ నాయకులు పాల్గొన్నారు.

## వర్గ విభేదాలు గొడవలకు పోవద్దు

### ప్రశాంత ఎన్నికకు ప్రతి ఒక్కరు సహకరించాలి

### జిల్లా ఎస్పీ నరసింహ



**సూర్యాపేట , అక్షిత ప్రతినిధి :** రెండవ విడతలో గ్రామ పంచాయతీ ఎన్నికల పోలింగ్ కేంద్రాల వద్ద సిబ్బంది అప్రమత్తంగా ఉండాలని జిల్లా ఎస్పీ నరసింహ అన్నారు. అందుకోసం ఎన్నికల నిబంధనలు,ఆంక్షలను అమలు చేయాలని ఆయన ఎన్నికల అధికారులు సిబ్బందిని కోరారు.ఓట్ల లెక్కింపు ప్రక్రియ సమయంలో తప్పుడు సమాచారం కోసం వెళ్లకుండా అభ్యర్థులను లెక్కింపు ప్రారంభంలోనే కూర్చోబెట్టుకోవాలని సూచించారు. శనివారం ఆయన సూర్యాపేట జిల్లా మోతే మండలం సిరికొండ గ్రామంతో పాటు ఆయా పోలింగ్ కేంద్రాలను ఆయన పరిశీలించారు,అనంతరం గ్రామంలో పోలీస్ సిబ్బందితో కలిసి కవాతు నిర్వహించారు. ఈ సందరరేగా ఆయన మాట్లాడుతూ గ్రామాలలో ప్రశాంత ఎన్నికల కోసం ప్రజలు సహకరించాలని కోరారు.వర్గ వివాదాలకు పోవద్దని, గొడవలు తగాదాలు పెట్టుకోవద్దని సూచించారు.ఈ ప్రజాస్వామ్య దేశంలో ఓట్లను ఒక పండుగలా నిర్వహించుకోవాలని,అందుకోసం ప్రతి ఒక్కరూ తమ ఓటు హక్కును సద్వినియోగం చేసుకోవాలని కోరారు.ఈ ఎన్నికల్లో పోటీచేసే అభ్యర్థులంతా ఒకే ఊరు వారే అయినందున కలిసి మెలిసి ఉండాలన్నారు.ఇందుకోసం ముఖ్యంగా యువత ఆదర్శంగా నిలవాలని సూచించారు.ఫలితాలు వెలువడిన అనంతరం విజయోత్సవ ర్యాలీలకు అనుమతి లేదని తెలిపారు.

ఈ సమయంలో ఎస్పి వెంట మునగాల సర్కిల్ ఇన్స్పెక్టర్ రామకృషా□రెడ్డి,స్పెషల్ బ్రాంచ్ ఇన్స్పెక్టర్ రామారావు,మోతే ఎస్ఐ అజయ్,ఎస్ఐ సైదులు, అర్మడ్ ఎస్ఐలు అశోక్, సాయిరాం,సిబ్బంది ఉన్నారు.

## కాంగ్రెస్ అభ్యర్థులను భారీ మెజార్టీతో గెలిపించాలి

### నారాయణఖేడ్ ఎమ్మెల్యే డాక్టర్ పి సంజీవరెడ్డి





**నారాయణఖేడ్, అక్షిత ప్రతినిధి :** గ్రామ పంచాయతీ ఎన్నికల నేపథ్యంలో నారాయణఖేడ్ నియోజకవర్గంలో సిర్గాపూర్ మండలంలోని పలు గ్రామాలలో కాంగ్రెస్ పార్టీ బలపరిచిన అభ్యర్థుల తరఫున నారాయణఖేడ్ ఎమ్మెల్యే డాక్టర్ పి సంజీవరెడ్డి ప్రచారం నిర్వహించారు.ఈ సందరరేగా కాంగ్రెస్ అభివృద్ధి, సంక్షేమ పథకాలకు ప్రజల నుంచి విశేష స్పందన లభించిందని తెలిపారు. పేదల కోసం సంక్షేమ పథకాలను క్షేత్రస్థాయిలో అమలు చేయాలని కార్యకర్తలకు సూచించారు. కాంగ్రెస్ అభ్యర్థులను భారీ మెజార్టీతో గెలిపించాలని ప్రజలను కోరారు.ఈ కార్యక్రమంలో స్థానిక నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## చలిలో ప్రయాణికులను ఆదుకుని మానవత్వం చాటుకున్న 108 సిబ్బంది

### ఃప్రమాదమరియుఆత్మహత్యాయత్నానికి గురైన బాధితులకు సేవలు

**సత్తుపల్లి, అక్షిత న్యూస్:** ఆంధ్రప్రదేశ్ రాష్ట్రం అనకాపల్లి జిల్లా ఎలమంచిలి నుంచి బయలుదేరిన యల్ఎమ్ఎల్ టూర్స్ అండ్ ట్రావెల్స్ బస్సు తెలంగాణ ఖమ్మం జిల్లా తల్లాడ 108 ఆఫీస్ ఎదురుగా రిపేర్ వచ్చి ఆగిపోయింది ( మరమ్మతులకు గురైంది ). బస్సు భద్రాచలం వైపు వెళ్లడానికి వెళ్తున్నారు. అప్పటికే మధ్య రాత్రి12(00:30).గంటలుదాటింది.చలిలోబిక్కుబిక్కు మంటున్న ప్రయాణికుల పరిస్థితిని గమనించిన తల్లాడ 108 సిబ్బంది ప్రజల సంక్షేమం కోసం 24 గంటలు అహర్నిశలు కష్టపడుతున్న 108 సిబ్బంది ఆ ప్రయాణికులకు 108 లొకేషన్ లో ఆశ్రయం కల్పించారు. సుమారు 40 మంది అందులో వృద్ధులు, చిన్న పిల్లలు మహిళలు ఉన్నారు. 108 సిబ్బంది సీనియర్ ఉద్యోగి పైలట్ ముళ్ళపాటి నరసింహారావు,ఎమర్జెన్సీ మెడికల్ టెక్నీషియన్ నల్లగట్ల రామారావు, ఆదూరి రాజేష్, మరొక సీనియర్108 ఉద్యోగి పైలట్ తాళ్లూరి కృష□,వారికి ఏర్పాట్లు చేశారు. ఉదయం వారికి మరల కొత్త బస్సు వచ్చే వరకు వారికి అన్ని రకాల వసతులు కల్పించారు. గమనించిన ఖమ్మం జిల్లా



108 సర్వీస్ మేనేజర్ ఆవులూరి దుర్గాప్రసాద్ మూడు జిల్లాలను నిరంతరం పర్యవేక్షిస్తున్న108 ప్రోగ్రాం మేనేజర్ పాటి. శివకుమార్, ప్రయాణికులు తల్లాడ 108సిబ్బందిని అభినందించారు.

బైక్ చైన్ తెగి పడిపోయిన యువకుడిని కాపాడిన 108 సిబ్బంది

అతివేగంగా వస్తున్న బైకు ( ద్విచక్ర వాహనం). అకస్మాత్తుగా చైన్ తెగిపోవడంతో యాక్సిడెంట్ అయింది. రోడ్డు మధ్యలో పడిపోవడంతో పెను ప్రమాదం తప్పింది. సత్తుపల్లి మండలం బుగ్గ పాడు గాంధీనగర్ కు చెందిన తాటి వెంకటేష్ 36 సంవత్సరాలు తండ్రి పేరు సత్యం. బ్యాంకు పని నిమిత్తం సత్తుపల్లి వచ్చి తిరుగు ప్రయాణంలో కాకర్లపల్లి సమీపంలో చైన్ తెగిపోయి రోడ్డు మీద పడిపోయాడు. సమాచారం అందుకున్న సత్తుపల్లి 108 సిబ్బంది ఇఎంటి ఎమర్జెన్సీ మెడికల్ టెక్నీషియన్ గొల్లమందల కృష□ ,పైలెట్ రాధాకృష□ హుటా హుటిన సంఘటనా స్థలానికి చేరుకున్నారు. గాయాల పాలైన వ్యక్తికి ప్రథమ చికిత్స చేసి అంబులెన్స్ లో మెరుగైన వైద్యం అందిస్తూ సత్తుపల్లి ప్రభుత్వ ఏరియా ఆసుపత్రిలో చేర్పించారు. ఆసుపత్రికి వచ్చిన తరువాత క్షతగాత్రుడికి అతని మొబైల్ ఫోన్ అందజేసి నిజాయితీ చాటుకున్నారు సత్తుపల్లి 108 సిబ్బంది. సకాలంలో స్పందించిన సత్తుపల్లి 108 సిబ్బందిని. వాహనదారులు108 సర్వీస్ జిల్లామేనేజర్అవులూరి.దుర్గాప్రసాద్ ,ప్రోగ్రాం మేనేజర్ పాటి. శివ కుమార్ అభినందించారు.అలాగే సత్తుపల్లి మండలం కొమ్ముగూడెం లో పురుగుల మందు తాగి ఆత్మహత్యాయత్నం సమాచారం అందుకున్న సత్తుపల్లి 108 సిబ్బంది( ఇఎంటి) ఎమర్జెన్సీ మెడికల్ టెక్నీషియన్ గొల్లమందల కృష□ పైలెట్ రాధాకృష□ హుటా హుటిన సంఘటన స్థలానికి చేరుకున్నారు. సోయం అజయ్. 20 సంవత్సరములు తండ్రి పేరు సత్యం.వ్యక్తిగత కారణాలవల్ల కలుపు మందు తాగి ఆత్మహత్యాయత్నం చేసుకున్నాడు. అంబులెన్స్ లోనే మెరుగైన వైద్యం అందిస్తూ సత్తుపల్లి ఆసుపత్రికి చేర్పించారు.

## శ్రీనివాస్ యాదవ్ హౌ ఆర్ యూ....



**సూర్యాపేట , అక్షిత ప్రతినిధి :** రాష్ట్ర రాజధాని హైదరాబాద్ న్యూ ఎమ్మెల్యే క్వార్టర్స్‌లో శనివారం జరిగిన సమావేశానికి ముఖ్య అతిథిగా హాజరైన ఉత్తరప్రదేశ్ మాజీ ముఖ్యమంత్రి,సమాజ్‌వాది పార్టీ అధినేత అఖిలేష్ యాదవ్ తో పాటు మాజీ మంత్రి ఎన్. రఘువీర్ యాదవ్ ని సూర్యాపేట జిల్లా కేంద్రానికి చెందిన టీపీసీసీ ఉపాధ్యక్షులు,ఓబీసీ సెల్ రాష్ట్ర నాయకులు తండు శ్రీనివాస్ యాదవ్ మర్యాద పూర్వకంగా కలిశారు.ఈ సందరరేగా అఖిలేష్ యాదవ్ తో ప్రత్యేకంగా కాసేపు కరచాలనం చేసినట్లు శ్రీనివాస్ యాదవ్ చెప్పారు.

## సమస్యలను పట్టించుకునే నాధుడే లేడు



**భీంగల్, అక్షిత న్యూస్:** బాల్కొండ నియోజకవర్గం భీంగల్ మండలం భీంగల్ గ్రామంలోని బాపూజీ నగర్ కాలనీలో సరిగ్గా డ్రైనేజీ వ్యవస్థ లేక మురుగునీరు రోడ్డు మీదనే పారుతున్నది, వీటివల్ల పందుల బెడద కూడా చాలా ఎక్కువగా ఉంది... ఈ మురుగు నీరు రోడ్ల మీద నుంచి పారడం వల్ల అక్కడ నివసిస్తున్న జనాలు అంటువ్యాధులు మరియు జ్వరాలతో బాధపడుతున్నారు. మున్సిపల్ అధికారులకు ఎన్నిసార్లు సమస్యలు విన్నవించిన చర్యలు తీసుకోలేదు.. అధికారులు కూడా ఆ కాలనీ దరిదాపుల్లోకి కూడా రాలేదు రాజకీయ నాయకులు రోడ్లు ఉన్నప్పుడు మాత్రమే వస్తారని సమస్యలు దూరం చేయరని అక్కడ ఉన్న జనాలు వాపోతున్నారు. మున్సిపల్ అధికారులు డ్రైనేజీ వ్యవస్థ సరిగా చేసి రోడ్డుపై ఉన్న గుంతలు పూడ్చి సమస్యని దూరం చేయాలని కాలనీ వాసులు కోరుతున్నారు... అలాగే వర్షాకాలంలో పడ్డ వర్షానికి రోడ్లు మొత్తం కోసుకుపోయి గుంతలు ఏర్పడ్డాయి వాటిని కనీసం పట్టించుకున్న పాపాన పోలేదు అధికారులు.. ఈ సమస్యనీ నిర్లక్ష్యం చేస్తే కలెక్టర్ దృష్టికి తీసుకెళ్తామని స్థానికులు డిమాండ్ చేస్తున్నారు.



# ప్రచారంలో దూసుకుపోతున్న హసీనాబాను అక్బర్ ఖాన్

### ఆగం కావద్దు అభివృద్ధిని మరువద్దు

### లీడర్ గా కాదు మీ కుటుంబ సభ్యురాలిగా పనిచేస్తా

### హామీలు కాదు అభివృద్ధి చేసి చూపిస్తా గెలుపు దీవెన ఇవ్వండి





**మహాదేవపూర్,అక్షిత ప్రతినిధి:** కాంగ్రెస్ పార్టీ బలపరిచిన మహాదేవపూర్ సర్పంచ్ అభ్యర్థి హసీనాబాను అక్బర్ ఖాన్ ప్రచారం జోరుగా సాగుతోంది. స్థానిక ప్రచారంలో భాగంగా ప్రజలు హసీనాబాను అక్బర్ కు అడుగడుగునా దీవిస్తున్నారు. తప్పకుండా మా ఓటు మీకే అంటున్నారు. హసీనాబాను వెంట చిన్న పెద్ద తేడా లేకుండా ఉత్సాహంగా ప్రచారంలో పాల్గొంటున్నారు. తాజాగా శనివారం మహాదేవపూర్ కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో నిర్వహించిన సమావేశంలో భూపాలపల్లి జిల్లా



అధ్యక్షుడు బట్టు కరుణాకర్, రాష్ట్ర ట్రేడ్ కార్పొరేషన్ చైర్మన్ ఐత ప్రకాష్ రెడ్డి,మంత్రి శ్రీధర్ బాబు ఆదేశాలతో నిజమైన సర్పంచి అభ్యర్థి హసీనాబాను అక్బర్ ఖాన్ లేనని స్పష్టం చేశారు. ఇన్ని రోజులుగా పార్టీ శ్రేణుల్లో ఉన్న అపోహను పూర్తిగా తొలగించారు. అనంతరం వారు మాట్లాడుతూ పార్టీ పరంగా ఎవరైనా పార్టీ వ్యతిరేక కార్యకలాపాలకు పాల్పడితే కఠిన చర్యలు తీసుకోవడం జరుగుతుందని హెచ్చరించారు. ప్రజల్లో గందరగోళం సృష్టించే వారిని ఓటర్లు నమ్మొద్దని పిలుపునిచ్చారు. మహాదేవపూర్ అభివృద్ధి లక్ష్యంగా కాంగ్రెస్ పార్టీ పనిచేస్తుందని అన్నారు. ప్రభుత్వ సహకారంతో గ్రామాన్ని అభివృద్ధి పథంలో ముందు ఉంచుతామని. ప్రతి ఒక్కరూ కాంగ్రెస్ పార్టీకి ఓటు వేసి భారీ మెజార్టీతో హసీనాబాను అక్బర్ ఖాన్ ను గెలిపించాలని కోరారు. కాంగ్రెస్ పార్టీ శ్రేణులు ఒకే తాటిపై వచ్చి హసీనా భాను అక్బర్ ఖాన్ తరపున ప్రచారానికి దిగటంతో గెలుపు ఖాయమని ప్రజలు చర్చించుకుంటున్నారు. గతంలో హసీనా భాను పోటీ చేసి ఓడిపోయిన సందరాన్నీ గుర్తుపెట్టుకుని ఈసారి గెలిపించాలని ప్రజలు సానుభూతి వ్యక్తం చేస్తున్నారు. దశాబ్ద కాలంగా అక్బర్ ఖాన్ కేవలం పార్టీ పదవిలో ఉండటంతో పాటు, ఎలాంటి పోటీకి నిలబడకపోవడం తాజాగా హసీనా భాను ఎన్నికల బరిలో దిగడంతో ప్రజల్లో పెద్ద ఎత్తున సానుభూతి వ్యక్తం అవుతుంది. గతంలో అక్బర్ ఖాన్ సర్పంచ్ గా వ్యవహరించి ప్రజలకు ఎలాంటి ఇబ్బందులకు గురి చేయకపోవడం కూడా ఎన్నికలలో హసీనాకు కలిసి వస్తున్నది. ఎన్నో హామీలు ఇచ్చి సర్పంచిగా గెలిచిన నాయకులందరూ ప్రజలను పట్టి పీడించిన చరిత్రను ప్రజలు గుర్తు చేసుకుంటున్నారు. ఓ వైపు శ్రీధర్ బాబు మంత్రి అండదండలు, కాంగ్రెస్ పార్టీ శ్రేణులు ఏక మొత్తంగా మోహరించడంతోపాటు సానుభూతి పవనాలు కూడా తోడవటంతో అక్బర్ ఖాన్ హసీనా భాను గెలుపు నల్లేరు మీద నడకేనని ప్రజలు అంటున్నారు.

# సజావుగా కౌంటింగ్ ప్రక్రియ

### గ్రామ పంచాయతీ రెండో విడత ఎన్నికల నిర్వహణకు బ్యాలెట్ బాక్సులతో తరలి వెళ్లిన పోలింగ్ సిబ్బంది

### జిల్లా ఎన్నికల అథారిటీ, జిల్లా కలెక్టర్ ఆదర్శ్ సురభి



**వనపర్తి, అక్షిత ప్రతినిధి :** వనపర్తి జిల్లాలో నిర్వహించనున్న రెండో విడత 5 మండలాల్లో గ్రామ పంచాయతీ ఎన్నికలు స్వేచ్ఛాయుత వాతావరణములో నిర్వహించేందుకు అన్ని ఏర్పాట్లు పకడ్బందీగా చేయడం జరిగిందని జిల్లా కలెక్టర్ ఆదర్శ్ సురభి సూచించారు. ఓటర్లు ఎలాంటి ప్రలోభాలకు తలోగ్గకుండ, భయభ్రాంతులకు గురి కాకుండా తమకు నచ్చిన అభ్యర్థికి ఓటు వేసుకోవాలని సూచించారు. శనివారం వనపర్తి, కొత్తకోట, ఆత్మకూరు, మండల కేంద్రాల్లోని ఎంపీడీఓ కార్యాలయల ఆవరణంలో, అమరచింత ప్రభుత్వ జెడ్పిహెచ్ఎస్ లలో ఏర్పాటు చేసిన డిస్ట్రిబ్యూషన్



కేంద్రాలను కలెక్టర్ పరిశీలించారు. వనపర్తి మండలంలోని 25 గ్రామ పంచాయతీల సర్పంచి స్థానాలు, 195 వార్డు మెంబర్లు, కొత్తకోట మండల పరిధిలో 24 సర్పంచి స్థానాలకు, 194 వార్డు మెంబర్లు, ఆత్మకూరు మండలంలో 11 సర్పంచి, 82 వార్డు మెంబర్లు, అమరచింత మండల పరిధిలో 12 సర్పంచి, 94 వార్డు మెంబర్లు , మదనాపూర్ మండల పరిధిలో 17 సర్పంచి, 137 వార్డు మెంబర్ల స్థానాలకు ఆదివారం ఎన్నికలు నిర్వహించేందుకు గాను మొత్తంగా 1020 పిఓలు, 1273 ఒపీఓ లు పోలింగ్ సిబ్బంది మెటీరియల్ తీసుకొని తరలి వెళ్ళారు. డిస్ట్రిబ్యూషన్ సెంటర్లో పోలింగ్ సిబ్బందికి ఏర్పాటు చేసిన వసతులను కలెక్టర్ పరిశీలించారు. ప్రతి పోలింగ్ కేంద్రం ముందు ఫారం – 9 లో అభ్యర్థుల పేర్లు, వారికి కేటాయించిన గుర్తు పోస్టర్ అతికించాలని సూచించారు. పోలింగ్ సిబ్బంది ఎన్నికల నిర్వహణకు అవసరమైన అన్ని రకాల మెటీరియల్, బ్యాలెట్ బాక్సులు, బ్యాలెట్ పేపర్లను తీసుకొని కేటాయించిన గ్రామ పంచాయతీకి రూట్ వారిగా బస్సులో తరలి వెళ్ళారు. ఎన్నికల సాధారణ పరిశీలకులు మల్లయ్య బట్టు, అదనపు కలెక్టర్ లోకల్ బాడీస్ యాదయ్య, అదనపు కలెక్టర్ రెవెన్యూ ఖీమ్యా నాయక్, ఆయా మండలాల తహసిల్దార్లు, ఎంపీడీవోలు, తదితరులు డిస్ట్రిబ్యూషన్ కార్యక్రమాన్ని పర్యవేక్షించారు.

# స్వేచ్ఛగా న్యాయబద్ధంగా ప్రజలు ఓటు హక్కును వినియోగించాలి

**జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి**

**రెండవ విడత గ్రామ పంచాయతీ పోలింగ్ కు అన్ని ఏర్పాటు పూర్తి**

**నిబంధనల ప్రకారం ఎన్నికల సిబ్బంది విధులు నిర్వహించాలి**

**ఉదయం 7 గంటల నుండి ఒంటి గంట వరకు పోలింగ్, మధ్యాహ్నం 2 గంటల నుండి కౌంటింగ్**

**సమస్యాత్మక పోలింగ్ కేంద్రాలలో వెబ్ క్యాస్టింగ్, సీసీ కెమెరాలతో నిరంతర పర్యవేక్షణ**



**ఖమ్మం/అక్షిత బ్యూరో :** రెండవ విడత గ్రామ పంచాయతీ ఎన్నికలు జరిగే గ్రామాల్లో పోలింగ్ ప్రశాంతంగా జరిగేందుకు పకడ్బందీ ఏర్పాట్లు చేశామని ప్రజలు స్వేఛ్ఛే, న్యాయబద్ధంగా ఓటు హక్కును వినియోగించుకోవాలని జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి అన్నారు.

నేడు (డిసెంబర్ 14న) రెండవ విడత గ్రామ పంచాయతీల ఎన్నికల సందర్భంగా కూసుమంచి మండల కేంద్రంలోని ప్రభుత్వ ఉన్నత పాఠశాల కామేపల్లి మండల కేంద్రంలోని ప్రభుత్వ జూనియర్ కళాశాల ప్రాంగణాల్లో ఏర్పాటు చేసిన ఎన్నికల సామాగ్రి పంపిణీ స్వీకరణ కేంద్రాలను శనివారం జిల్లా కలెక్టర్ తనిఖీ చేశారు.

డిస్ట్రిబ్యూషన్ రిసెప్షన్ కేంద్రాలలో బ్యాలెట్ పత్రాలు బ్యాలెట్ బాక్సులు పోలింగ్ లో వినియోగించే ఎన్నికల సామాగ్రిని పరిశీలించి పోలింగ్ సిబ్బందికి కలెక్టర్ పలు సూచనలు చేస్తూ నిబంధనల మేరకు విధులు నిర్వర్తించాలని ఎక్కడ ఎటువంటి వివాదాలు లేకుండా సజావుగా ఎన్నికలు జరిగేలా చూడాలని అన్నారు. ఎలాంటి లోటుపాట్లు గందరగోళానికి తావులేకుండా సిబ్బందికి ఎన్నికల నిర్వహణకు అవసరమైన సామాగ్రి చెక్ లిస్టు ఆధారంగా అందినదా లేదా అన్నది జాగ్రత్తగా పరిశీలించుకోవాలని ఉప సర్పంచ్ ఎన్నిక తదితర అంశాల మీద పూర్తి అవగాహన కలిగి ఉండాలని పంచాయతీ ఎన్నికల్లో నిబంధనల ప్రకారం ఎన్నికలసిబ్బంది తమ విధులు నిర్వహించాలని కలెక్టర్ ఆదేశించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి మాట్లాడుతూ నేడు (డిసెంబర్ 14) ఆదివారం రెండవ విడతలో జిల్లా నందు ఆరు మండలాల (ఖమ్మం రూరల్, కూసుమంచి, ముదిగొండ, నేలకొండపల్లి, తిరుమలాయ పాలెం, కామేపల్లి) పరిధిలో సర్పంచ్ వార్డు మెంబర్ స్థానాలకు పోలింగ్ జరుగుతుందని అన్నారు. పోలింగ్ ఉదయం ఏడు గంటలకు ప్రారంభమై మధ్యాహ్నం ఒంటిగంట వరకు జరుగుతుందని ఆ తర్వాత మధ్యాహ్నం రెండు గంటల నుండి కౌంటింగ్ నిర్వహించి ఉప సర్పంచ్ ఎన్నిక పూర్తి చేసి ఫలితాలను వెల్లడిస్తామన్నారు. సమస్యాత్మక పోలింగ్ కేంద్రాలపై ప్రత్యేక దృష్టి పెట్టి ఏలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా కట్టుదిట్టమైన భద్రతకు పోలీస్ శాఖ ఆధ్వర్యంలో బందోబస్తు కల్పించామని వివరించారు. సమస్యాత్మక పోలింగ్ స్టేషన్ లొకేషన్స్ గుర్తించి క్రిటికల్ పోలింగ్ కేంద్రాలలో వెబ్ కాస్టింగ్ ఏర్పాట్లు చేశామని, సీసీ కెమెరా ద్వారా నిరంతరం పర్యవేక్షిస్తామని, సెన్సిటివ్ కేంద్రాలలో మైక్రో అబ్జర్వర్లు నియమించినట్లు కలెక్టర్ తెలిపారు.గ్రామ పంచాయతీ పోలింగ్ లో ప్రజలు స్వేఛ్ఛే, న్యాయబద్ధంగా ప్రజాస్వామ్యం ద్వారా లభించిన ఓటు హక్కును తప్పనిసరిగా వినియోగించాలని అన్నారు. గ్రామంలో ప్రతి ఓటు విలువైనదని ఓటర్లు అందరూ నిర్ణీత సమయానికి పోలింగ్ కేంద్రాలకు వచ్చి ఎవరి ప్రభావానికి లోను కాకుండా స్వేఛగా ఓటు వేయాలని కలెక్టర్ కోరారు.

గ్రామ పంచాయతీ ఎన్నికలు మూడు విడతల్లో పూర్తి అయ్యే వరకు గ్రామాలలో ఎన్నికల కోడ్ అమల్లో ఉంటుందని, మొదటి, రెండవ దశలో ఎన్నికైన అభ్యర్థులు ఇతరులు ఎన్నికల ప్రవర్తనా నియమావళిని ఉల్లంఘించరాదని, ఏకగ్రీవమైన గ్రామపంచాయతీలలో సైతం ఎన్నికల కోడ్ అమలులోనే ఉంటుందని కలెక్టర్ స్పష్టం చేశారు.

పోలింగ్ సిబ్బంది, అన్ని శాఖల అధికారులు సమన్వయంతో పనిచేసి ఎన్నికలను విజయవంతంగా పూర్తి చేయాలన్నారు. పోలింగ్ కేంద్రాల్లో సౌకర్యాలు, తాగునీరు, కూర్చునే ఏర్పాట్లు, ప్రత్యేక అవసరాలున్న ఓటర్లకు సహాయక చర్యలు చేపట్టాలని అధికారులను కలెక్టర్ ఆదేశించారు.

# ఫ్యూచర్ సిటీ కాకుండా విలేజ్లుగా మార్చాలి

**పట్టణాలకు సమానంగా గ్రామాలలో సదుపాయాలు కల్పించాలి**

**ఎమ్మెల్యే జూలకంటి**



**మిర్యాలగూడ, అక్షిత ప్రతినిధి :** నిత్యం ప్రజలకు అందుబాటులో ఉండి ప్రజా సమస్యల పరిష్కారం కోసం పనిచేసే నాయకులను సర్పంచ్ ఎన్నికలలో ఎన్నుకోవాలని కోరారు. ప్రజా సమస్యల పరిష్కారం కోసం సిపిఐ ఎం పార్టీ అభ్యర్థులు నిరంతరం ఉద్యమాలు నిర్వహిస్తున్నారని ప్రజా సేవకులుగా నిలిచే సిపిఎం పార్టీ అభ్యర్థులను సర్పంచి ఎన్నికల్లో గెలిపించాలని కోరారు. ఆయా గ్రామాలలో సిపిఎం పార్టీ పోటీ చేస్తుందని ప్రజల కోసం పనిచేసే సిపిఎం పార్టీ నాయకులను గెలిపించాలని, అదేవిధంగా సిపిఎం మద్దతుతో నిలిచిన అభ్యర్థులను గెలిపించి ప్రజలు ప్రజాస్వామ్యాన్ని కాపాడాలని కోరారు. డబ్బు మద్యానికి ప్రలోభాలకు గురై ఓటును అమ్ముకోకూడదని సూచించారు. తాత్కాలిక ప్రయోజనాలకు ఓటును అమ్ముకుంటే ఐదు సంవత్సరాలు నష్టపోవాల్సి వస్తుందని ఓటర్లు గుర్తించుకోవాలని కోరారు. గ్రామాల అభివృద్ధికి కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు నిధులు కేటాయించాలని సూచించారు. ఇప్పుడు వరకు గ్రామ పంచాయతీలకు నిధులు కేటాయించకపోవడంతో గ్రామాల అభివృద్ధి కుంటుపడిందని రెండు సంవత్సరాల పాటు ప్రత్యేక అధికారుల పాలన నడవడంతో గ్రామాలలో సమస్యలు తీవ్రంగా తిష్ట వేశాయని ఆవేదన వ్యక్తం చేశారు. ఫ్యూచర్ సిటీ రూపొందించడం కాదు ఫ్యూచర్ విలేజిలుగా మార్చేందుకు ప్రభుత్వాలు ప్రత్యేక చర్యలు తీసుకోవాలన్నారు. పట్టణాల మాదిరిగానే గ్రామాలలో మౌలిక సదుపాయాలు కల్పించాలన్నారు. దేశంలో కేరళ రాష్ట్రంలో మాదిరిగానే స్థానిక సంస్థలకు అధికారాలు ఇవ్వాలని బడ్జెట్లో సరైన నిధులు కేటాయించాలని డిమాండ్ చేశారు. సర్పంచ్ ఎన్నికల్లో ఓటర్లు ఆలోచించి ప్రజల కోసం పనిచేసే నాయకులకు గెలిపించుకున్నట్లయితే గ్రామాలు అభివృద్ధి సాధ్యమవుతుందన్నారు. సమావేశంలో సిపిఎం జిల్లా కమిటీ సభ్యులు వినోద్ నాయక్, నాయకులు బొచ్చు కోటి రెడ్డి, ఉన్నాం వెంకటేశ్వర్లు నాగయ్య, నాగరాజు పాల్గొన్నారు.

# ఎంపీ ఎమ్మెల్యే సహకారంతో గ్రామాన్ని అభివృద్ధి చేస్తా

**మీ అమూల్యమైన ఓటు వేసి గెలిపించండి..**

**సర్పంచ్ అభ్యర్థి సంగమేశ్వర్ పాటిల్**



**నారాయణఖేడ్, అక్షిత ప్రతినిధి:** నారాయణఖేడ్ నియోజకవర్గంలో మానూర్ మండలం తోర్నల్ గ్రామాన్ని ఎంపీ, ఎమ్మెల్యే సహకారంతో అన్ని రకాల సౌకర్యాలతో అభివృద్ధి చేస్తానన్నారు. తమ అమూల్యమైన ఓటు కత్తెర గుర్తుపై వేసి గెలిపించాలన్నారు.సంగమేశ్వర్ పాటిల్ మాట్లాడుతూ.. ఎంపీ ఎమ్మెల్యే సహకారంతో గ్రామాల్లో అన్ని రకాల అభివృద్ధి పథంలో తీసుకెళ్తానన్నాడు. నీటి సమస్య, రోడ్ల సమస్య, మురికి నీటి సమస్య,పాఠశాల మౌలిక సదుపాయాలు, ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణం, వికలాంగులకు, వృద్ధాప్య వితంతు పెన్షన్లు అదే విధంగా అర్హులందరికీ రేషన్ కార్డులు అందే విధంగా సహకరిస్తానని తెలిపారు. గ్రామాన్ని ఆదర్శ గ్రామంగా తీర్చిదిద్దే విధంగా చర్యలు తీసుకుంటానన్నారు. గ్రామ ప్రజలు అందరూ సహకరించి కత్తెర గుర్తుకు ఓటు వేసి అధిక సంఖ్య మెజారిటీతో గెలిపించాలని కోరారు.

# విశ్వ విద్యాలయాల్లో విద్యార్థి సంఘాలకు ఎన్నికలు నిర్వహించాలి :ఎస్ఎఫ్ఐ

**రాష్ట్ర ఉపాధ్యక్షులు దామెర కిరణ్**




**నార్కట్ పల్లి,అక్షితన్యూస్:** భారత విద్యార్థి ఫెడరేషన్ ఎస్ఎఫ్ఐ మహాత్మా గాంధీ యూనివర్సిటీ మహాసభ కర్రెం రవి కుమార్ అధ్యక్షతన నిర్వహించడం జరిగింది .ఈ మహాసభ కు ముఖ్య అతిథిగా రాష్ట్ర ఉపాధ్యక్షుడు దామెర కిరణ్ జిల్లా కార్యదర్శి ఖమ్మం పాటి శంకర్ హాజరయ్యారు. అనంతరం వారు మాట్లాడుతూ మహాత్మా గాంధీ యూనివర్సిటీలో గాని రాష్ట్రం వ్యాప్తంగా యూనివర్సిటీ లో విద్యార్థి సంఘాల ఎలక్షన్స్ నిర్వహించాలి అన్నారు .అలాగే మహాత్మ గాంధీ విశ్వవిద్యాలయంకి 1000 కోట్లు బడ్జెట్లో కేటాయించాలి అలాగే యూనివర్సిటీలో ఉన్న సెల్ ఫైనాన్స్ కోర్సులు రెగ్యులర్ చేయాలి విద్యార్థి సమస్యల గురించి ఇలా అనేక సమస్యలు హాస్టలు కాలేజీలు సమస్యల గురించి ఎస్ఎఫ్ఐ ముందుంటుందని మాట్లాడడం జరిగింది . ప్రభుత్వం చేతుల్లో ప్రవేట్కిరణ ఉందా లేదా ప్రవేట్ కంపెనీలు చేతుల్లో ప్రభుత్వం ఉందా అనే అంశం గురించి చెప్పడం జరిగింది,యూనివర్సిటీ బాగుపడాలంటే ఉస్మానియాకి వెయ్యి కోట్లు బడ్జెట్ కేటాయించినట్లు ఈ మహాత్మా గాంధీ కూడా 1000 కోట్లు బడ్జెట్ కేటాయించాలని విన్నవించారు. ఎస్ఎఫ్ఐ నాటి నుండి నేటి వరకు ఎలా ఉందో వివరించడం జరిగింది, విద్యార్థులు నైపుణ లక్షణాలు ఎలా పెంపొందించుకోవాలి , ఎస్ఎఫ్ఐ నాయకులు ఈ సమాజంలో పేద విద్యార్థుల కోసం న్యాయం కోసం ధర్మం కోసం పోరాడుతారు యూనివర్సిటీ సమస్యల, ఇలా అనేక విద్య సమస్యలు ఆ సమస్యలను ఎలా నెరవేర్చాలి అనే అంశంపై గురించి అని చెప్పడం జరిగింది . ఈ కార్యక్రమంలో జిల్లా కమిటీ సభ్యులు నవదీప్, మహాత్మా గాంధీ యూనివర్సిటీ ఎస్ఎఫ్ఐ కమిటీ సభ్యులు అఖిల్, మధు , వినోద్, అశోక్, సంపత్,తదితరులు పాల్గొన్నారు.

www.aakshitha.com People's voice అక్షిత AKSHITHA NATIONAL DAILY జాతీయ దినపత్రిక



## కొత్త జీఎస్టీ అమలు ఎక్కడ

**యాధేచ్చగా పాత ధరలే వసూళ్లు**

**జీఎస్టీ తగ్గినా దుకాణల ఎదుట ప్రదర్శించని ధరలు**

**పట్టించుకోని సంబంధిత శాఖధికారులు**





**ఖాజీపేట, అక్షిత ప్రతినిధి :** వస్తు సేవల పన్ను తగ్గింపు సంబరాలు జిల్లా మినహాయింపు దేశమంతా జరుగుతున్నాయి. నిత్యవసరాల సరుకులపై జీఎస్టీ తగ్గినా క్షేత్రస్థాయిలో అమలు కావడంలేదు. ప్రభుత్వం తగ్గించిన కొత్త స్లాబులు మాత్రం అమలుకు నోచుకోవడం లేదు.మార్కెట్లోని నిత్యవసరాల వస్తువులపై యాదేచ్చగ పాత ధరలవసూళ్లు కొనసాగుతున్నాయి.

జిల్లా అంతటా ఇదే పరిస్థితి నెలకొంది. కొందరు వ్యాపారులు జీఎస్టీ తగ్గింపు విధానాన్ని బహిష్కరి%శీ%చినట్టు కనిపిస్తోంది. ఆందోళనలో వినియోగదారులు... కానరాని నిబంధనలు... ప్రతి దుకాణం వద్ద తగ్గిన సరుకుల ధరలను ప్రదర్శించలని జిల్లా అధికారులు సంభంధిత కింది స్థాయి ఉద్యోగుల ద్వారా దుకాణాదారులను అదేశించారు. అయితే జిల్లాలో ఆ పరిస్థితి ఎక్కడ కనిపించడం లేదు. ధరల వ్యాత్యాసంపై ఎవరైనా వినియోగదారుడు వ్యాపారులను ప్రశ్నిస్తే ప్రస్తుతం ఇంకా అమలు కావడంలేదని అమలు తర్వాత జీఎస్టీ తగ్గింపు వర్తిస్తుందని కొనుగోలుదారులను నిలువునా ముంచేస్తునారు. పర్యవేక్షణ లేక పోవడంతో ధరల దోపిడికి అడుకట్ట లేకుండా పోతుందని ప్రజలు చెబుతున్నారు. ఎలక్ట్రానిక్ వస్తు మొదలుకొని నిత్యవసర సరకుల ధరలు వరకు జీఎస్టీ తగ్గింపుపై అటు అధికారులు ప్రజాప్రతినిధులు

నిత్యము అవగాహన సదస్సులు, ర్యాలీలు చేస్తూ అవగాహన కాల్పిస్తున్నారు. ఇప్పటికైనా సంబంధిత అధికారులు స్పందించి చర్యలు తీసుకొవాలని ప్రజలు కోరుకుంటున్నారు.

## ఓటు మన ఊరి భవిష్యత్తుకు పునాది

**భీంగల్, అక్షిత న్యూస్ :** ఎంపీ ఎమ్మెల్యేల సహకారంతో గ్రామానికి నిధులు తీసుకొచ్చి అభివ ృద్ధి చేస్తానని చెలిమెల రాజన్న తెలిపారు.తొలిసారిగా ప్రజా సేవకు అంకితమ వుదామనే ఉద్దేశ్యంతో స్థానిక సంస్థల ఎన్ని కల్లో పోటీ చేస్తున్నానని ఎన్నికల్లో ఆశీర్వ దించాలని స్వతంత్ర సర్పంచ్ అభ్యర్థి చెలిమేల రాజన్న తెలిపారు. భీమ్ గల్ మండలం లింగాపూర్ గ్రామ సర్పంచ్ అభ్యర్థిగా మీ ముందుకు వస్తున్నానని తెలిపారు. వచ్చే ఎన్నికల్లో బ్యాటు గుర్తుకు ఓటేసి తనను గెలిపిస్తే ప్రజల సమస్యలు తీరుస్తానని హామీ ఇచ్చారు. తొలిసారిగా ఎన్నికల బరిలోకి నిలుస్తున్నానని, గ్రామస్తుల మద్దతు కూడగట్టుకోని, ప్రజల సహకారంతో నామినేషన్ వేసినట్లు ఆయన తెలిపారు. బ్యాటు గుర్తుపై పోటీ చేస్తున్న చెలిమెల రాజన్న ను ప్రజలు తనను ఆదరిస్తే గ్రామంలో మంచినీటి సమస్య తీర్చడానికి క ృషి చేస్తానని' గ్రామంలో ప్రత్యేకంగా బోర్లు వేయించి కుళాయిల ద్వారా ఇంటింటికి నీటి సరఫరా చేసేందుకు తప్పకుండా క ృషి చేస్తానని హామీ ఇచ్చారు. అదేవిధంగా గ్రామానికి పూర్తిస్థాయిలో వైద్య సేవలు అందించడానికి సైతం అంకితభావంతో క ృషి చేస్తారని స్పష్టం చేశారు. సర్పంచ్ గా అవకాశం కల్పిస్తే గ్రామ సమ గ్రాభివ ృద్ధికి చేస్తానని ఈ సందఠరేగా చెలిమెల రాజన్న హామీ ఇస్తూ మీ అమూల్యమైన ఓటును బ్యాటు గుర్తుకు వేసి భారీ మెజార్టీతో గెలిపించాలని వేడుకున్నారు.

# ఆధ్యాత్మిక శోభ

**సాంస్కృతిక వైభవంతో ముగిసిన శ్రీ రాధా గోవింద రథయాత్ర**

**హరే కృష్ణ మూమెంట్, హైదరాబాద్ రథయాత్రలో భక్తిశ్రద్ధలతో పాల్గొన్న వేలాది మంది భక్తులు**






**హైదరాబాద్, అక్షిత ప్రతినిధి :** హరేకృష్ణ మూమెంట్, హైదరాబాద్ ఆధ్వర్యంలో నిర్వహించిన భవ్యమైన 4వ వార్షిక శ్రీ రాధా గోవింద రథయాత్ర శనివారం కోకాపేటలో అత్యంత వైభవంగా, ఆధ్యాత్మిక ఉత్సాహంతో జరిగింది. ఈ మేరకు వేలాది మంది భక్తులు పాల్గొని భక్తి శ్రద్ధలతో, సంస్కృతి, సాంప్రదాయాలతో రథయాత్రను మహెూత్సవంలా జరుపుకున్నారు.

ఈ మేరకు రథంపై సుందరంగా అలంకరించబడిన శ్రీ శ్రీ రాధా గోవిందుల సుందరమైన విగ్రహాలు దివ్య రూపంలో విరాజిల్లగా, భక్తులు అపారమైన ఉత్సాహంతో రథాన్ని ముందుకు లాగారు. రథయాత్ర మార్గంలో భక్తులు సంకీర్తనలు, భజనలతో మార్మోగించారు. ఈ క్రమంలోనే భక్తులకు ప్రసాదం పంపిణీ, ఆధ్యాత్మిక సేవలతో కోకాపేట ప్రాంతం అంతా శోభాయామానంగా మారిపోయింది.

శ్రీ కృష్ణ గోసేవ మండల గోశాలలో ప్రారంభమైన రథయాత్ర, గండిపేట మెయిన్ రోడ్ 'వై' జంక్షన్ నుంచి కోకాపేట 'ఎక్స్' రోడ్, అల్లు స్టూడియోస్, 7 హిల్స్ గేటెడ్ కమ్యూనిటీ, రాజపుష్ప ఆత్రియా, గోల్డెన్ మైల్ రోడ్ మీదుగా హరేకృష్ణహెరిటేజ్ టవర్ ప్రాజెక్టు స్థలానికి చేరుకుంది. మార్గమధ్యంలోని నివాసులు రథంపై పూలు చల్లుతూ, ప్రార్థనలు చేస్తూ దర్శనం చేసుకున్నారు.

ప్రత్యేక పూజా– అర్చనల కోసం ఏర్పాటైన ఆధ్యాత్మిక స్టాళ్ల వద్ద భక్తులు కొబ్బరికాయలు, పూలు, పండ్లు మొదలైన నైవేద్యాలు సమర్పించారు. ప్రకాశవంతమైన దీపాలతో, పూలతో



రమణీయంగా అలంకరించబడిన రథం, ఆధునిక భద్రతా సౌకర్యాలైన ూ ఎయిర్ బ్రేక్స్, స్టీరింగ్ వ్యవస్థ, కానోపీ అడ్జస్ట్మెంట్ సిస్టమ్ తదితరాలతో సిద్ధం చేయబడింది. సుమారు 500 మందికిపైగా భక్తులు రథాన్ని సమిష్టిగా లాగుతూ భక్తిని, ఐక్యతను ప్రదర్శించారు. వాలంటీర్లు, అనౌన్స్మెంట్ టీమ్‌లు, భద్రతా బ ృందాలు సమన్వయంగా సేవలు అందించి దైవ సేవలో తరించారు.

కార్యక్రమాల్లో తొలుత ప్రథమ పూజ, ప్రథమ ఆరతిని నిర్వహించి అనంతరం అతిథుల చేతుల మీదుగా ఏర్పాటు చేసిన రథయాత్ర మార్గం పరిశు ద్ధ కార్యక్రమం నిర్వహణతో ప్రారంభమయ్యాయి. ఈ వేడుకకు ముఖ్య అతిథిగా

తెలంగాణ హైకోర్టు న్యాయమూర్తి జస్టిస్ నగేశ్ భీమపాక హాజరయ్యారు.

శ్రీమాన్ సత్యగౌర చంద్రదాస ప్రభూజీ (ఎంటెక్, ఐఐటీ––మద్రాస్), అధ్యక్షులు ూ హరేకృష్ణ మూమెంట్, హైదరాబాద్ ప్రాంతీయ అధ్యక్షులు ూ అక్షయపాత్ర ఫౌండేషన్ (తెలంగాణ ఆంధ్రప్రదేశ్) ఈ కార్యక్రమానికి అధ్యక్షత వహించారు.

రథయాత్రలో భాగంగా భక్తులు హరిదాసుల భజన%––%కీర్తనలు ఆలపిస్తూ, వేదసాహిత్య పుస్తకాలను పంపిణీ చేశారు. పిల్లల వేషధారణ నాటికలు, బేసిల్ ఉడ్స్ స్కూల్ విద్యార్థుల సాంస్క ృతిక ప్రదర్శనలు, రంగు రంగుల రంగోలీలు, కోలాటం న ృత్యాలతో రథయాత్ర మరింత ఆకర్షణీయంగా మారింది. దాదాపుగా 20,000 మందికిపైగా భక్తులకు దొన్న ప్రసాదం పంపిణీ చేయబడింది. సాయంత్రం నిర్వహించిన వైవిధ్యభరితమైన పటాకుల ప్రదర్శన ఆ ప్రాంతాన్ని ఆధ్యాత్మిక వెలుగులతో నింపింది.హరేకృష్ణ హెరిటేజ్ టవర్ స్థలంలో కార్యక్రమం ముగింపు సందఠరేగా శ్రీమాన్ సత్య గౌర చంద్ర దాస ప్రభూజీ ప్రవచనం మరియు మహా మంగళహారతి నిర్వహించారు. అనంతరం భక్తులకు విందు ప్రసాదం అందించారు.తన ప్రవచనంలో ప్రభూజీ, రథయాత్ర యొక్క చారిత్రక గురించి, ఆధ్యాత్మిక ప్రాముఖ్యత, శ్రీ చైతన్య మహాప్రభువు సంకీర్తన ఉద్యమం మరియు విశ్వగురు శ్రీల ప్రభుపాదుల ప్రపంచ వ్యాప్త కృష్ణభక్తి ప్రచార యజ్ఞంతో అనుసంధానిస్తూ వివరించారు. విశ్వగురు శ్రీల ప్రభుపాదుల బోధనల ప్రకారం "రథయాత్రలో పాల్గొనడం అంటే భగవంతుడైన శ్రీకృష్ణునితో నేరుగా సత్సంగం కావడమే. రథంపై విరాజిల్లుతున్న శ్రీకృష్ణుడిని దర్శించేవారెవ్వరైనా, రథానికి అంగుళం సేవ చేసినా లేదా కీర్తనలో పాల్గొన్నా, అపారమైన ఆధ్యాత్మిక లాభాన్ని పొందుతారు. దైవంతో భాగస్వామ్యం ప్రతి జీవుడికి విమోచనాన్ని ప్రసాదిస్తుంది. రథయాత్ర అనేది దైవికోత్సవం. ఇందులో భగవంతుడే స్వయంగా బయటకు వచ్చి అందరిని ఆశీర్వదిస్తాడు. మన ఇంట్లోకీ, హ ృదయంలోకీ ప్రవేశించి మన కష్టాలను తొలగించి, మన చైతన్యాన్ని ఉన్నత స్థితికి చేర్చే ఉత్సవమే ఈ రథయాత్ర అని ప్రభూజీ గుర్తు చేశారు". ఈ కార్యక్రమం విజయవంతానికి సహకరించిన విశిష్ట అతిథులు, భక్తులు, వాలంటీర్లు, పోలీస్ సిబ్బంది, మీడియా ప్రతినిధులు, ప్రభుత్వ అధికారులకు ప్రభూజీ హ ృదయపూర్వక క ృతజ్ఞతలు తెలిపారు.

రథయాత్ర వంటి ఆధ్యాత్మిక ఉత్సవాలు సమాజంలో శాంతి, ఐక్యత, ఆధ్యాత్మిక అవగాహన పెంపొందించడంలో కీలక పాత్ర పోషిస్తాయని హరేకృష్ణ మూమెంట్ సంస్థ పునరుదాటించింది.

భక్తుల సౌకర్యార్థం ఉత్తమమైన ఏర్పాట్లు చేయడం ద్వారా రథయాత్రను మరపురాని ఆధ్యాత్మిక అనుభూతిగా తీర్చిదిద్దడం జరిగింది.




**అభయాంజనేయ స్వామి ఆలయంకి అల్లావుద్దీన్ పటేల్**

# 150 సిమెంట్ బస్తాల వితరణ..

**శేరిలింగంపల్లి అక్షిత ప్రతినిధి..** శేరిలింగంపల్లి నియోజకవర్గం బీ.ఆర్ ఎస్ పార్టీ ఆధ్వర్యంలో కొండాపూర్ డివిజన్ సీనియర్ నాయకులు అల్లావుద్దీన్ పటేల్ ఆర్థిక సహకారం తో ప్రేమ నగర్ బ్లాక్ 2 అభయాంజనేయ స్వామి దేవాలయానికి 50,000/–( 150 బస్తాలు సిమెంట్ బాగ్స్) ఆర్థిక సహాయం చేయడం జరిగినది.

ఈ కార్యక్రమంలో మాజీ కార్పొరేటర్ బొబ్బ నవత రెడ్డి,మారబోయిన రవి యాదవ్, మిద్దెల



మల్లారెడ్డి, సంగారెడ్డి,శ్రీనివాస్ గౌడ్ , నిమ్మలరామకృష్ణ గౌడ్ లు పాల్గొన్నారు. బొబ్బ నవత రెడ్డి మాట్లాడుతూ అల్లావుద్దీన్ మైనారిటీ అయి ఉండి హిందూ దేవాలయంకు 50,000 రూపాయల ఆర్థిక సహాయం చేయటం చాలా గొప్ప విషయం అని,కొండాపూర్ డివిజన్ లో ప్రజలకు చేస్తున్న సహాయ సహకారాలు గర్వించదగిన విషయం అని,మునుముందు కొండాపూర్ డివిజన్ ప్రజలకు అండదండగా ఉంటూ సహాయ సహకారాలు అందిస్తారని తెలియచేయడం జరిగినది.ఈ కార్యక్రమంలో సంతోష్, బాలరాజ్,గౌస్,అనంతరెడ్డి తదితరులు పాల్గొన్నారు.